గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా “నేషనల్ ఎక్సెన్స్ బెస్ట్ అవార్డును అందుకున్న జిల్లా ఎస్సి బాలికల సంక్షేమ శాఖ అధికారిణి బి.రాజాలు భాయి 2

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు 2

సూర్యాపేట | శుక్రవారం | 20-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 207 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## 15 ఏళ్లు దాటిన వాహనాలు
# తుక్కు కిందకే

• ముసాయిదా సిద్దం చేస్తున్న ప్రభుత్వం • కేంద్ర మార్గదర్శకాల మేరకు నిర్ణయం




హైదరాబాద్,సెప్టెంబర్19 ( నిజం చెపుతాం
తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు... .అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు.

వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది.

# తిరుమలను అపవిత్రం చేసిన వారిని వదిలిపెట్టం

• కారకులు ఎవరో కనిపెట్టి చర్యలు తీసుకుంటాం
• తిరుమలలో ప్రక్షాళన చర్యలు మొదలు పెట్టాం
• సిఎం చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి,సెప్టెంబర్19( నిజం చెపుతాం
తిరుమలను అపవిత్రం చేసిన వాళ్ల గురించి ఆధారాలు లభ్యమైన వెంటనే చర్యలు తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. ల్యాబ్ రిపోర్టులో అపవిత్ర పదార్దాలు వాడారని చెప్పారు. దీనికి కారకులెవరో కనిపెట్టి చర్యలు తీసుకుంటాం అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా వెలగపూడిలో సచివాలయం వెలుపల ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. పేదలకు స్వయంగా టోకెన్లు ఇచ్చి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడారు. తిరుమలలో శానిటేషన్, ప్రసాదాలు, అన్న క్యాంటీన్లను దెబ్బతీశారు. వెంకటేశ్వరస్వామిని తీసుకెళ్లి పెళ్లిళ్లు, పేరంటాలు ఉంటే అక్కడ కూడా ఊరేగించే పరిస్థితికి వచ్చారు. ఆరోజు కూడా నేను తప్పుబట్టాను. రాజకీయ ప్రయోజనాల కోసం వేంకటేశ్వరస్వామిని ఉపయోగించుకోవడం కరెక్టు కాదన్నారు. 'వెంకటేశ్వరస్వామి హిందువులకు కలియుగ దేవుడు. ఇలా చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఎవరైనా శ్రీవారికి అపచారం తలపెడితే.. వచ్చే జన్మలో కాదు, ఈ జన్మలోనే శిక్షిస్తాడని అందరూ నమ్ముతారు. ఇలాంటి దుర్మార్గులను ఏంచేయాలో అర్థం కావడంలేదు. కక్కుర్తికి కూడా హద్దులు ఉంటాయి. కానీ హద్దులు దాటి ప్రవర్తించి ఏదైనా చేస్తామనే పరిస్థితికి వచ్చారు. ఎన్టీఆర్ తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టారు. నాసిరకంగా అన్నదానం చేయడంతో చాలా ఫిర్యాదులొచ్చాయి. హిందువులు జీవితంలో ఒక్కసారైనా వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని, కోరికలు చెప్పుకోవాలని అనుకుంటారు. అలాంటి పవిత్రమైన ప్రదేశాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించారు. తిరుమలలో ఇప్పటికే ప్రక్షాళన ప్రారంభించాం. చాలా వరకు ఫలితాలు వచ్చాయి. ఆధారాలు దొరికితే బాధ్యులపై చర్యలు ఉంటాయి. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాల్సిందే. ఇంటి వద్దే తిరుమల సెట్ వేసి పైశాచిక ఆనందం పొందారు. భక్తుల మనోభావాలు దెబ్బతిని చాలా మంది బాధపడ్డారు. నా జీవితంలో ఇంత గొప్ప విజయం ఎప్పుడూ రాలేదు. దానికి కారణం ఇలాంటి విషయాలన్నీ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే.. గత ప్రభుత్వం వాటిని దుర్మార్గంగా రద్దు చేసింది. ఒక పవిత్రమైన భావంతో పేదల ప్రజలకు అన్నం పెట్టేందుకు వీటిని ఏర్పాటు చేశాం.



# చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ధోరణి

• అన్ని రంగాల్లోనూ అవినీతి కార్యక్రమాలే
• 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదు
• విపక్ష పార్టీ తీరుపై ఘాటు విమర్శలు చేసిన పొంగులేటి

హైదరాబాద్,సెప్టెంబర్19( నిజం చెపుతాం
తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు దామోదర్ రెడ్డి, కొండా సురేఖలతో కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చు కోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

### వారికి అన్యాయం చేస్తోందన్న హరీష్ రావు



హైదరాబాద్,సెప్టెంబర్19( నిజం చెపుతాం
హామీలు అమలు చేయకుండ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికార పార్టీ రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ తన అధికారిక ఎక్స్ ఖాతాలో హరీశ్ ఓ పోస్ట్ చేశారు. 'రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజాభవన్?కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటోంది. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన దీనిని తీవ్రంగాఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంటి? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు, ఎందుకు ఇన్ని ఆంక్షలు? ప్రజాభవన్ కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం? రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు' అని హరీశ్ విమర్శించారు.

## స్కిల్ వర్సిటీ నిర్వహణకు
# వందకోట్లు

• కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలి • బోర్డుతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్19నిజం చెపుతాం
తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ నిర్వహణకు ప్రభుత్వం తరపున రూ.100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం కోరారు. సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.



సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్శిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని ఆయన కోరగానే అంగీకరించినట్టు ఆనంద్ మహీంద్రా తెలిపారు

# ఎన్నికల కమిషనర్‌గా కుముదిని బాధ్యతలు

హైదరాబాద్,సెప్టెంబర్19నిజం చెపుతాం
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత జులైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది.

# అత్యాచారం కేసులో జానీమాస్టర్ అరెస్ట్

### గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలింపు



హైదరాబాద్,సెప్టెంబర్19నిజం చెపుతాం
కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీబాషాను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసు బృందం గోవాలోని లాడ్జిలో అతడిని అదుపులోకి తీసుకుంది. అక్కడి కోర్టులో హాజరు పరిచి నగరానికి తీసుకొస్తున్నారు. నేరుగా ఉప్పరపల్లి కోర్టులో జానీ మాస్టర్‌ను హాజరుపరిచే అవకాశముంది. తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా..జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల ను అందజేస్తున్న ఎమ్మెల్యే....బాలు నాయక్..



చింతపల్లి. సెప్టెంబర్ 19 నిజం చెపుతాం..

ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ లో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వంఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ముందు మాట నిలబెట్టుకుంటున్నారు. సంక్షేమ రాజ్యమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు పరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షలకు పైగా రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు స్వయం సహాయక కార్యక్రమాల ద్వారా మహిళలను మరింత ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు ఆ సంఘాలకు మహిళలకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. త్వరలో రైతుబంధు కూడా అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంద నే సిద్ధాంతంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ చింతపల్లి మండల తాసిల్దార్ కే. రామకాంత్ శర్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగరేకులు నాగభూషణం, మాజీ ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్, మాస మంజుల భాస్కర్,కాసారం శ్రీనివాస్, ఎలిమినేటి నరసింహ, చింతపల్లి ఆర్ఐ సునీత, పలు గ్రామాల లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టుల సవరణపై వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం......



చింతపల్లి. సెప్టెంబర్ 19 నిజం చెపుతాం...

చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాలలోని ఓటర్ లిస్టులో నెలకొన్న తప్ప ఒప్పులపై చింతపల్లి మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ఎంపీడీవో సుజాత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలలో ని వార్డులలో ఓటర్ లిస్ట్ లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇటీవల మండల పరిధిలోని పలు గ్రామాల్లో బి ఎల్ వో లు నిర్వహించిన ఇంటింటి సర్వే పూర్తి కావడం జరిగింది అని, అందులో చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించడంతోపాటు వార్డులు చేర్పులు మార్పులు, ఇంటి పేర్లు, వయసు తదితర సమస్యపై వచ్చినటువంటి అభ్యర్థన ల ను స్వీకరించి నూతన ఓటర్ లిస్టు తయారుచేయడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు బి ఎల్ వో లు తదితరులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు

- (మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సురేష్
- (మీ పిల్లలయితే అంతే నిర్లక్ష్యం వహిస్తారా... బి ఎం పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య

మిర్యాలగూడ సెప్టెంబర్, 19 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో గల స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎఐఎంఐఎం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో నున్న స్కాలర్షిప్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్ మాలంపాటికు వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి అనేక మంది విద్యార్థులకు స్కాలర్షిప్ నిధులు అందక విద్యార్థులు చదువులను మధ్యలోనే స్వస్తి పలకాల్సి పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలియజేస్తూ అలాగే విద్యాసంస్థలు కూడా మూసివేసే పరిస్థితి ఏర్పడిందని తెలియజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను ప్రభుత్వము ఏర్పడగానే పెండింగ్ లోనున్న స్కాలర్ షిప్ నిధులను వెంటనే విడుదలచేస్తానని వాగ్దానం చేయడం జరిగినదని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని తన ఆవేదనను వ్యక్తం చేస్తూ ప్రభుత్వము ఏర్పడి దాదాపు 9 నెలల పైబడినా ఇప్పటిదాకా ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యా కళాశాల హాస్టల్ పెండింగ్ బిల్లుల స్కాలర్ షిప్ నిధులతోపాటుగా హాస్టల్లో పెండింగ్ లో నున్న మెస్ బిల్లులను కూడా వెంటనే విడుదలను చేయాలని కోరడం జరిగింది.విద్యార్థుల ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే మాల మహానాడు జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోవడం సిగ్గుచేటని తెలియజేస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యాశాఖ మంత్రి పదవిని తన చెప్పు చేతుల్లో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో విద్యార్థుల సంఘాల నాయకులతోపాటుగా పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఉద్యమాల ద్వారా నైనావిద్యార్థుల హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.బి.ఎం.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, మాల మహానాడు జాతీయ విద్యార్థి జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,గిరిజన హక్కుల పోరాట సభ్యుడు కేతావత్ కృష్ణ నాయక్,లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలకంఠం తోపాటుగా అనేకమంది విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# తెలంగాణ జర్నలిస్ట్ యాంటీ అటాక్స్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా దాస్



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

ఐజేయూ అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ యాంటి అటాక్స్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా దాస్ మాతంగి నియమితులయ్యారు.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మాతంగి దాస్ మూడు దశాబ్దాలకు చేరువగా జర్నలిజం వృత్తిలో ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో సేవలందించి నిర్విఘ్నంగా కొనసాగు తున్నారు. జర్నలిజం తొలినాళ్ళ నుంచి జర్నలిస్టు సంఘంలో సమ్మిళితమవుతూ వేములపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అరంగ్రేటం చేసి ఇంతింతై వటుడింతై అన్న చందంగా మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, పదేళ్లు నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, సంఘం రాష్ట్ర కౌన్సిల్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, నల్గొండ జర్నలిస్ట్ యాంటి అటాక్స్ కమిటీ సభ్యులుగా వివిధ పర్యాయాలు విశిష్ఠ సేవలందించారు.1995లోనే ఆంధ్రజ్యోతిలో వేములపల్లి కంట్రిబ్యూటర్ గా జర్నలిజం రంగంలోకి అరంగ్రేటం చేసి ఆ తదుపరి వార్త వేములపల్లి, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ పట్టణ, కోదాడ స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యూరో, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ చిన్న మధ్యతరహా డైలీస్, పిరియాడికల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వివిధ స్థాయిల్లో సేవలందించారు.ఆ తదుపరి జర్నలిజంలో మూడు దశాబ్దాలుగా అన్న అనుభవాన్ని రంగరించుకొని అక్షిత తెలుగు జాతీయ దిన పత్రికను స్థాపించి చీఫ్ ఎడిటర్ గా... పత్రికను హైద్రాబాద్ కేంద్రంగా ప్రధాన పత్రికలకు ధీటుగా నడిపిస్తున్నారు. ప్రస్తుతం ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఉన్న తనను తెలంగాణ జర్నలిస్ట్ యాంటి అటాక్స్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ఐజేయూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, సంఘం జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కే.సత్యనారాయణ, హెచ్ యూజే అధ్యక్షులుగా శిగా శంకర్, తెలంగాణ చిన్న మధ్యతరహా దిన, మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్ ఇతర యూనియన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో సంఘం తనకు అప్పగించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తానని ధీమా వ్యక్తం చేశారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ పెద్దల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం పట్ల వివిధ సంఘాల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి జర్నలిస్టులకు మరిన్ని సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న మాజి సర్పంచ్ మోహనరెడ్డి



తుర్కపల్లి, సెప్టెంబర్ 19(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, మోతీరాం తండా, మర్రికుంట తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల్లో గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో దాసరి సద్గురు, గురు బాలరాజు, మల్లేష్ ,రాజు ,గురువయ్య ,రాళ్ల బండి సుగ్రీవ చారి, ఓం గురు, బాలయ్య ,కొమరయ్య ,పోచ మల్లు, రాజమల్లు, గురువయ్య, గ్రామస్తులు, తండావాసులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులతో ఓటర్ లిస్ట్ సవరణ పై సమీక్ష సమావేశం.



తుర్కపల్లి, సెప్టెంబర్ 19(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ సవరణ కొరకు మండల అఖిలపక్ష నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అఖిలపక్ష నాయకులతో సలహాలు ,సూచనలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, బాలు యాదవ్ ,సోమోల వెంకటేష్, నరేందర్ ,రమేష్ ,గిద్దె కరుణాకర్, ఐలేష్ యాదవ్, జక్కుల వెంకటేష్, పోతరాజు జహంగీర్, గడ్డమీది నరసింహ ,సిల్వర్ దుర్గయ్య, ఎంపిఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొక్కొండ రాహుల్ గౌడ్



తుర్కపల్లి, సెప్టెంబర్ 19(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొక్కొండ రాహుల్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్ తెలిపారు. గురువారం ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిష్ట పరచడానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సత్కరించిన బుడిగే పెంటయ్య గౌడ్



రాజాపేట,సెప్టెంబర్ 19(నిజంచెపుతాం)

ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆశీస్సులతో ఎన్నికైన రాజపేట మండలకి చెందిన సిలివేరు బాలరాజుగౌడ్, మడోవత్ విఠల్ నాయక్ లని కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్ గురువారం సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, బింగిరమేష్,గౌర బక్కయ్య,పాండవుల బస్వాయ్య గౌడ్, బల్లమహేష్,గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా గుర్తించాలి.కనీస వేతనం ఇవ్వాలి.



ఆరోగ్య మిత్ర సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)

ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా గుర్తించాలని, జి ఓ 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మొదటి రోజు గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా ఆరోగ్య మిత్రలు సమ్మె శిబిరంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ...2007 సంవత్సరం నుండి నేటికి గత 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలు ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందిస్తూ సేవలు చేస్తున్నారనీ కానీ నేటికి వారి వేతనం 13 వేలు దాటలేదని అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టు పద్దతిలో జిఓ 60 ప్రకారం కనీసవేతనం 22,750 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలనీ ఆరోగ్య డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెకు ప్రజలు, ప్రజా సంఘాలు మద్దత్తు ఇవ్వాలని , సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య మిత్రల యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మీసాల మహేష్, మొగులుగానీ కాటమయ్య,కోశాధికారి సబిత యూనియన్ జిల్లా నాయకులు మహేందర్, బాలయ్య,సుమ,ఇందిరమ్మ,జ్యోతి,శ్రీను,జ్యోతి,శారద,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా "నేషనల్ ఎక్సెలెన్స్ బెస్ట్ అవార్డును అందుకున్న జిల్లా ఎస్సి బాలికల సంక్షేమ శాఖ అధికారిణి బి.రాజాలు భాయి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల,ఎస్.సి.బాలికల వసతి గృహము షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి,వసతి గృహ సంక్షేమ శాఖ అధికారిణి డి.రాజాలుబాయి,హెచ్.డబ్ల్యు.ఓ.హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా "నేషనల్ ఎక్సెలెన్స్ బెస్ట్ అవార్డు షీల్డ్" ఇవ్వడం జరిగింది.జాతీయ ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా" జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ నుండి దళిత,బడుగు, బలహీన వర్గాల విద్యార్థినిల అభ్యున్నతికోసం సామాజిక విద్య, సేవారంగాలలో విశిష్ట సేవలకు గుర్తింపుగా హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ గారిచే మోత్కూరు మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్.సి.బాలికల వసతి గృహము షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ, వసతి గృహ సంక్షేమ అధికారినిణి.డి.రాజాలుబాయి,హెచ్.డబ్ల్యు.ఓ.ఆర్.టి.సి.ఎక్స్ రోడ్డు,హైద్రాబాద్, గవర్నర్ నివాసం యందు "నేషనల్ ఎక్సెలెన్స్ బెస్ట్ అవార్డు షీల్డ్" మరియు ప్రశంస పత్రము అందుకోవడం జరిగింది. మాతృభాష తెలుగు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక విభిన్న రంగాలలో ప్రతిభావంతులను ప్రోత్సహించి వారి సేవలకుగాను భావితరాలకు తెలిసేలా పురస్కారాన్ని అందించారు. అవార్డుతోపాటుగా, పుస్తకం,జ్ఞాపికను అందుకున్న డి.రాజాలుబాయి,హెచ్. డబ్ల్యు.ఓ.ఘనంగా సన్మానించి సత్కరించారు. అవార్డును అందుకున్న డి.రాజాలుబాయి,హెచ్. డబ్ల్యు.ఓ.మాట్లాడుతూ "వసతి గృహ బాలికలకు విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా విద్యను అందించడంలో మరింత కృషిచేస్తానని" తెలిపారు. మరియు "ఈ అవార్డు నాకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకం మరింత బాధ్యతను పెంచింది" అన్నారు. ఈ కార్యక్రమములో రాజాలుబాయి పలువురు గిరిజన సంఘ నాయకులు,ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు.

# జడ సోమలింగం యాదవ్ పార్థివ దేహానికి నివాళులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

జడ సోమలింగం యాదవ్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన యాదవ సంఘం ప్రముఖులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు. మిర్యాలగూడ యాదవ సంఘం కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, గౌరవ అధ్యక్షుడు చింతల చెరువు లింగయ్య యాదవ్, గౌరవ సలహాదారు కేపి రాజు యాదవ్, గౌరవ సలహాదారు గుండే బోయిన నాగేశ్వరావు యాదవ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, జడ రాములు యాదవ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు జవాజి సత్యనారాయణ యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్, వేములపల్లి యాదవ సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు. సమాజానికి జడ సోమలింగం యాదవ్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ యాదవ సంఘం నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## రైతుల రుణమాఫీ కోసం డిమాండ్: -మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హౌస్ అరెస్ట్



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

హైదరాబాద్‌లో ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు "రైతుల రుణమాఫీ" కోసం జరిగే ప్రజా భవన్ ముట్టడికి ముందుగా, నల్లగొండ జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు మరియు మాజీ మిర్యాలగూడ మార్కెట్ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, రైతులకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని" డిమాండ్ చేశారు. "పూర్తిస్థాయిలో ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు. అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యంలో తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి," అని ఆయన పేర్కొన్నారు.

## రైతుల రుణమాఫీపై పోలీసుల ముందస్తు అక్రమ అరెస్టులు: సిపిఐ, సిపిఎం నాయకుల ఆందోళన



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు వీరపెల్లి వెంకటేశ్వర్లు, మట్టి మనిషి వేణు, పల్లి పాండురంగారావు గార్లను తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులు రైతుల రుణమాఫీ విషయంలో ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో జరిగినవని వారు తెలిపారు. వారికి ప్రకారం, కొన్ని పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, తమ పార్టీలు (సిపిఐ, సిపిఎం) ముట్టడికి పిలుపునివ్వకపోయినా, ముందస్తుగా పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని ఆరోపించారు. సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ, "అరెస్టు చేయడం బాధాకరం కాదు. కానీ రైతులకు రుణమాఫీ పూర్ణ స్థాయిలో అమలు కాకపోవడం మరింత బాధాకరంగా ఉంది" అని అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన హామీని గుర్తు చేస్తూ, "రైతులకు బేషరతుగా పూర్తి రుణమాఫీ చేయాలన్న వాగ్దానంపై నిలబడి, 2015 నుండి 2024 జనవరి వరకు తీసుకున్న రుణాలను ఎలాంటి కటాఫ్ డేట్లు లేకుండా మాఫీ చేయాలి" అని డిమాండ్ చేశారు. వీరు, "కటాఫ్ డేట్లు పెట్టడం రైతులకు అన్యాయం చేస్తోంది" అని మండిపడ్డారు.

## జడ సోమలింగం యాదవ్ కు నివాళులర్పించిన తిప్పన



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన జడ సోమలింగం యాదవ్ (75) అనారోగ్యంతో నిన్న (18-09-2024) మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి గారు, ఈరోజు వారి నివాసానికి వెళ్లి, సోమలింగం యాదవ్ పార్దివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ధైర్యం చెబుతూ, దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఆయుర్వేదిక్ డాక్టర్ పండిట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులను కలిసిన మాల మహానాడు మండల నూతన కమిటీ



వలిగొండ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)

మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరమాండ్ల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సాంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్, బోడ విజయ్, వల్కి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి కి పోలగాని వెంకటేష్ గౌడ్ వినతి పత్రం



మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నిజం న్యూస్)

ఈ రోజు మిర్యాలగూడ నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న నాలుగు ఫ్లైఓవర్స్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు నాగార్జున సాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ ఛాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ గారు, రహదారి మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఆయన, మిర్యాలగూడ నియోజకవర్గానికి మెటల్ రోడ్డు నిధులు కేటాయించాలని, ఆళ్లగడప నుండి ములకల కాలం వరకు డాంబర్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా మొత్తం సుడిగాలి పర్యటన చేసి, అన్ని సీట్లను గెలుచుకునేందుకు సిద్దంగా ఉన్నారు. కష్టపడుతున్న కార్యకర్తలకు న్యాయం చేస్తూ, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని, మంత్రిగారు వెంకటేష్ గౌడకు పూర్తి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. మంత్రిగారు, వెంకటేష్ గౌడకు రానున్న రోజుల్లో మంచి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.


## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



వలిగొండ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన కూర శివమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని సైదులు గౌడ్, బత్తిని చిన్న నగేష్ గౌడ్, కొండూరు సాయి, కూర రవి, తాళ్ల శ్రీను, బోళ్ల రామచంద్ర, కూర నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## వలిగొండ గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరించిన గణేష్ యూత్



వలిగొండ సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)

మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయానికి 10000/- రూపాయల విలువగల పుస్తకాలను గ్రంథాలయ ఇన్చార్జి పిట్టల అంజనేయులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ అధ్యక్షులు చిన్నం వెంకటేష్, సభ్యులు కోల అశోక్, జువ్వగాని కృష్ణ, కోల మల్లేష్, జువ్వగాని రవి, కల్యూరి శ్రీకాంత్, గుణగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష



వలిగొండ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణ కేంద్రంలో గురువారం ఉదయం ఖిలానగర్ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్య, నీటి సమస్యపై ఖీలానగర్ కాలనీ నుండి రాంనగర్ కాలనీ వరకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలనీవాసుల సమస్యలపై స్పందించి వారి సమస్యలను త్వరలో పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సై యుగంధర్, ఎంపీఓ కేదారేశ్వర్, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, మనోహర్, వలిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పట్టణంలోని వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని వద్ద అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించిన ప్రియాంక హాస్పిటల్ యాజమాన్యం





చౌటుప్పల్,సెప్టెంబర్ 19(నిజం చెపుతాం):

అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రియాంక హాస్పిటల్ యజమాన్యం వారి సహకారంతో డా: శ్వేత ప్రియాంక సుధీర్ గార్ల చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని రాంనగర్ కాలనీ వాసులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా వినాయకుడికి అన్నదానానికి సహకరిస్తున్న ప్రియాంక ఆస్పటల్ వారికి మా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి భాస్కర్ గుప్త,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,తాడూరి పరమేష్,గత సంవత్సరం లడ్డుగా విజేత చెరుకు రాకేష్ లకు అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీఅధ్యక్షులు చెవగోని వెంకటేష్ గౌడ్,వర్గాల కుమార్ గౌడ్,తొర్పునూరి బాబు గౌడ్,చెరుకు అశోక్ గౌడ్, తోర్పునూరినరసింహ గౌడ్,తోర్పునూరి రవి గౌడ్,చెరుకు శీను గౌడ్,తోర్పునూరి జంగయ్య,బాలగోని నరసింహ, తూర్పునూరి మల్లేశం గౌడ్,చెవగోని మహేష్,ఉష్కాగుల శ్రీశైలం,ఉష్కాగుల వెంకటేష్,కళ్లెం నాగరాజు,సందగళ్ళ నాగరాజు, తూర్పునూరి లింగస్వామి, చెవగొని గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద ముత్యాలు లడ్డు కైవసం



మునుగోడు సెప్టెంబర్ 19 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలోని గణేష్ నవరాత్రులు ముగిసిన సందర్భంగా 9వ వార్డులో వేలంపాట నిర్వహించడం జరిగింది. ఆ వార్డుకు చెందిన జెనిగల ముత్యాలు యాదవ్ 36016 రూపాయలకు లడ్డు పాట దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వాదం చేసి తొమ్మిది నవ రాత్రులు పూజలు ముగించుకున్న ఆ యొక్క లడ్డుని అవార్డు సమక్షంలో వారి చేతుల మీదుగా ముత్యాలు యాదవ్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది...

## వినాయక మండపం దాతగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి



మునుగోడు సెప్టెంబర్ 19 (నిజం న్యూస్):

రాత్రి కిష్టాపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దాతగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కిష్టాపురం గ్రామానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి వారు మాట్లాడుతూ గణేష్ ఆశీస్సులు కిష్టాపురం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారన్నారు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి గణేష్ శాశ్వత నిర్మాణ మండపం నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురిగినరసింహ ఫ్రెండ్స్ పవర్ యూత్ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ పవర్ యూత్ అధ్యక్షుడు పంతంగి గిరి గౌడు, మునుకుంట్ల శివ, నిరుడు శేఖర్, జాజుల నరేష్, పంతంగి రాజు, పులి, మునుకుంట్ల శివ, కాటంరాజు మల్లు శీను, సురిగిరాగవులు, జాజుల నరేష్ గుడి పంతులు తదితరులు పాల్గొన్నారు...

# అరెస్ట్ లు కాదు ...అప్పులు మాఫీ చేయండి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 20 నిజం చెపుతాం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణ మాఫీ చేయకపోవడం వలన రైతాంగం ప్రజాభవన్ ముట్టడి కిపిలిపివ్వడం జరిగింది. హైదరాబాద్ లో ప్రజా భవన్ ముట్టడికి వచ్చిన రైతులను ప్రభుత్వం అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. అరెస్ట్ చేయడం కాదు అప్పులు మాఫీ చేయండి.. రెండు లక్షలు రుణ మాఫీ చేయడానికి 31లక్షకోట్లు కేటాయిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం 18లక్షల కోట్లతో నె చేతులు దులుపుకున్నాందున రైతాంగం ప్రజాభవన్ ముట్టడికి పిలుపిచ్చిందని. అందుకే రైతాంగం లో వచ్చిన అగ్రహాన్ని గుర్తించైనా ప్రభుత్వం రెండు లక్షల పై బడిన అప్పు కలిగిన రైతులకు రైతు యొక్క అప్పు ఎంత ఉన్నదనే దానితో సంభందం లేకుండా ప్రభుత్వం చేస్తానన్న రెండు లక్షల రూపాయలను వారి ఖాతాలల్లో జమ చేయాలని.. లేనియెడల రైతులు మళ్ళి వడ్డీ వ్యాపారుల బారిన పడాల్సి వస్తుందని అందుకని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలు వెంటనే జమచేయాలి.. అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారాంటిలకు సంభందించిన పథకాలాన్నింటినికాలయాపన చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్ తునికి సాయిలు. గోపగాని శ్రీనివాస్ గోపగాని వెంకన్న ఉప్పుల నాగమల్లు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో...

**మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు పంపిణీ.**




నేరేడుచర్ల 19(నిజం చెప్తాం న్యూస్):

రాపోల్ నవీన్ కుమార్ గఆర్థిక సహాయముతో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి గారు కాంప్లెక్స్ హెడ్మాస్టరు బట్టు మధు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవే మార్గంగా సేవే లక్ష్యంగా నిరుపేదలకు అనాథలకు అండగా అండగా ఉంటుందని రేపటి భావితరాలకు విద్యార్థులు తొలి మెట్లని ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు కన్న కలలను అంతర్జాతీయ వేదికపై వెలిగించాలని అది కేవలం చదువుతోటే సాధ్యమని నాణ్యమైన విద్య గవర్నమెంట్ పాఠశాలలోనే అందుతుందని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను భక్తిశ్రద్ధలతో నేర్చుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రీ సూర్యనారాయణ రెడ్డి ఎం జి ఎఫ్ సభ్యులు కట్ట శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ఎం సైదులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ తక్కెళ్ళ నాగార్జున కర్రి సతీష్ రెడ్డి పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ గ్రామ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలి...



నేరేడుచర్ల 19 (నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలనే దృఢమైన ఆలోచన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేయు సమయాన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో ఇటీవలి పకృతి అకాల వర్షాల వల్ల జన జీవనశైలి అతలాకుతలం కాబడి వారి సహాయ సహకారాల పట్ల పార్టీ కార్యక్రమాలు నిలిచి పోయాయనీ కానీ చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర పార్టీ పట్ల కార్యకర్తల పట్ల మరవడమనేది అసాధ్యమని , తెలుగుదేశం పార్టీ తెలుగు బాష ఉన్నంత వరకు తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటదనీ.. అసలు పార్టీ స్థాపితమే హైదరబాద్ నడిబొడ్డుననే విషయాన్ని పార్టీ పట్ల విమర్శ చేసే వారు గుర్తించాలని రాష్ట్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ప్రసాద్ నేరేడుచర్ల లో విలేకరుల సమావేశంలో తెలిపారు. పార్టీ ద్వారా పలు పదవులు , ఆర్థికాభివృద్ధి చెందిన వారే పార్టీని వీడడం బాధాకరమని నాలుగు దఫాలు పూర్తి కాబడి ఐదవ దఫా ప్రభుత్వాలు మారిననూ పార్టీ అధికారంలో లేకున్ననూ గ్రామ స్థాయిలో పార్టీ అభిమానులు నిజమైన కార్యకర్తలు ఉండడం వల్లనే అనీ

పార్టీ ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు ఎంతగా మేలు చేయబడ్డాయనేది గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీతో కలిసొచ్చే పార్టీలతో రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి ఉన్నదనీ రాబోయే ఎన్నికల్లో టీడీపీ మిత్రపక్షాలకే ప్రజలు మద్దతు ఇస్తారనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. ఇట్టి సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య పట్టణ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు పాల్గొన్నారు.

# రైతు పెట్టుబడి సాయం ప్రభుత్వం వెంటనే అందించాలి...



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను.

నేరేడు చర్ల 19( నిజం చెపుతాం న్యూస్):

రైతు పెట్టుబడి సాయం వెంటనే ప్రభుత్వం అందజేయాలని సిపిఎం పార్టీ నేరేడుచర్ల మండల కార్యదర్శి సిరికొండ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఫత్తే పురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వానాకాలం యొక్క పంటకాలం సగం రోజులు దాటిన నేటికి ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. ఫతేపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామసభలో మడుపు దేవయ్య రెండోసారి శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికైనట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చ సోమయ్య పార్టీ నాయకులు ఆరే వెంకటయ్య, పెద్దపంగా సామేలు పెద్దపంగా వెంకటయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ టీపీ .టి .ఎల్.ఎఫ్.సన్మానం



నేరేడుచర్ల 19/ నిజం చెప్తుతాం న్యూస్:

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ టిపి .టి.ఏల్.ఎఫ్. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గౌరవించి, ప్రత్యేక సన్మానం కార్యక్రమం జరిగిన్నది స్థానిక శ్రీ అంజలి పాఠశాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ . జె.నర్సిహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మాట్లాడుతూప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ గౌరవ సన్మానం చేయడం జరిగింది.

ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు అందించాలని జిల్లా కన్వీనర్ జె. నరసింహారావు డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి డమాడ్ చేసారు.. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి మద్దతు అవసరమని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడతామని ఈ కార్యక్రమంలో అంజలి స్కూల్ ప్రిన్సిపల్ సైదిరెడ్డి ఉపాధ్యాయులు జానకి రాములు నాగమణిటి.పి.టి.ఎల్ .జిల్లా నాయకులు మామిడి జానకి రాములు.ఉపేంద్ర చారి, గోవర్ధన్ రావు.జనార్ధన నాగరాజు.నాగలక్ష్మి, సూజత .సత్య.శ్రీనివాస్ రెడ్డి

# పెంచికల్ దిన్న ప్రభుత్వ వైద్యాధికారిగా సౌమ్య శ్రీ బాధ్యతలు స్వీకరణ...



నేరేడుచర్ల 19 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యురాలిగా సౌమ్యశ్రీ బాధ్యతలు స్వీకరించారు వైద్య అధికారి సౌమ్యశ్రీ నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బదిలీ అయింది పెంచికల్ దిన్న ప్రాథమిక కేంద్రానికి వచ్చారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



పెన్ పహాడ్, సెప్టెంబర్ 19( నిజం చెపుతాం :)

పెన్ పహాడ్ మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన మేకల రాజయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించాడు. గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ తన వంతుగా పదివేల రూపాయలు సహాయము అందజేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట సుధాకర్, శ్రీను, నాగభూషణం, దుర్గయ్య, రవి, జానకి రాములు, కుమారులు సైదులు, వీరయ్య, మేకల సక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 21లోపు ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలి.



నేరేడుచర్ల 19( నిజం చెపుతాం న్యూస్):

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాలో ఎటువంటి తప్పులు ఉన్న ఈనెల 21లోపు అభ్యంతరాలు తెలపాలని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు.గతంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా జానల్ న్న, లాల్ లక్ష్మీపురం గ్రామా పంచాయతీలుగా ఏర్పడగా మొత్తం 19 గ్రామ పంచాయతీలలో 168 వార్డులు 21,305 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 10588, మహిళలు, 11, 217 మంది ఓటర్లు ఉన్నారు. ముసాయిదా జాబితాను పరిశీలించి కుటుంభ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. రాజకీయ పార్టీల నాయకుల నుంచి వచ్చిన అభ్యంతరాలను, సలహాలు, సూచనలను ఈనెల 26లోగా పరిష్కరించి ఈనెల 29న ఓటరు తుది జబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో పట్టణ ఓట్లు గ్రామాల్లో, గ్రామాల ఓట్లు పట్టణంలో ప్రచురించారని కొంత మందికి రెండు చోట్ల ఓటు నమోదు అయినట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగించాలని బీఆర్ఎస్ నాయకుడు అరిబండి సురేశ్ బాబు, పట్టణ సీపీఎం కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీపీఎం నాయకుడు నీలా రాంమూర్తి సభ దృష్టికి తీసుకవచ్చారు. రెవెన్యూ శాఖ పంపించిన నివేదికను ఆధారంగానే ఓటర్ జాబితాను రూపొందించామని, మృతిచెందిన, డబుల్ ఓట్లు తొలగించాల్సింది రెవెన్యూశాఖ వారిదేనని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీఓ హరిసింగ్, నాయకులు డి. ధనంజయనాయుడు, రాపోలు నవీన్ కుమార్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పత్తిపాటి విజయకుమార్, సిరికొండ శ్రీను, జిలకర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, తక్కెల నాగార్జున, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో విద్యార్థులు ముందుకు సాగాలి




జూనియర్ సివిల్ జడ్జ్ పర్వీన్ కౌసర్

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 19 నిజం చెపుతాం

తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సు లో భాగంగా ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ ఫర్ హిన్ కౌసర్ పాల్గొని మాట్లాడుతూ చట్టాల పైన అవగాహనతో సమాజంలో తాము అన్ని రంగాలలో ఎదిగేందుకు పాటు పడాలని చేయాలని కోరారు. విద్యార్థులు అడిగి వారికున్న సమస్యలను తెలుసుకున్నారు చదువుకున్న విద్యార్థులు మనకు చట్టాలపై వున్న అవగాహన ను హక్కులను పదిమందికి ఉపయోగపడే విధంగా తెలియజేయాలన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు సాగాలని అన్నారు ఒక ప్రణాళిక బద్ధంగా చదువుతూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి శ్రీలత అధ్యక్షులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ శోభారాణి స్థానిక ఎస్సై ఏడుకొండలు న్యాయవాదులు జిల్లా కుమారస్వామి కారింగుల వెంకటేశ్వర్లు గుగులోతు రాజారాం మల్లెపాక రవికుమార్ వంగాల నాగరాజు ఓర్సు రాజు ఉప్పల మహేష్ వేణు రాజు కోర్టు సూపర్ ఇండెంట్ శ్రీనివాస్లి సిబ్బంది అంజయ్య,పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 19 నిజం చెబుతాం:

హమాలి సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు గురువారం మండల కేంద్రంలో మాసారం రైస్ మిల్లు లో పనిచేస్తున్న హమాలి సమస్యలు పై సర్వే నిర్వహించి ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సాధించుకున్న చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికులు హక్కులను హరిస్తూ ఉన్నారు తక్షణమే మోడీ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మికుల సమక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రమాదవశాత్తు గురైన కార్మికులకుతక్షణ సహాయం అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు. సుజిత్ .సభ్య. మోహన్ .తారన్. రంజిత్ .వెంకన్న ఉపేందర్. ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పంచాయితీల్లో.. డిజ 'టల్' లావా దేవీలు !



ఏలూరు సెప్టెంబర్ 19( నిజం పత్రిక ప్రతినిధి) : జిల్లాలోని పంచాయతీల్లో వివిధ రకాల డిజిటల్ లావాదేవీలకు గ్రహణం పట్టింది. దీంతో ఇంటి పన్నులు, ఇతరాలను వసూలు చేయలేకపోతున్నారు. గ్రామ, డివిజన్, జిల్లాస్థాయి అధికారులు దీన్ని పట్టించుకోవడం లేదు. డిజిటల్ చెల్లింపులు సజావుగా సాగుతాయని ఆర్భాటంగా ప్రకటించిన అధికారుల మాటలు జిల్లాలోని పంచాయతీల్లో వివిధ రకాల డిజిటల్ లావాదేవీలకు గ్రహణం పట్టింది. దీంతో ఇంటి పన్నులు, ఇతరాలను వసూలు చేయలేకపోతున్నారు. గ్రామ, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు దీన్ని పట్టించుకోవడం లేదు. డిజిటల్ చెల్లింపులు సజావుగా సాగుతాయని ఆర్భాటంగా ప్రకటించిన అధికారుల మాటలు ఆదిలోనే హంసపాదుగా మారాయి.

### గతేడాది నిర్ణయించినప్పటికీ.. అమలు కావడం లేదు

పంచాయతీల్లో డిజిటల్ లావాదేవీలు అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీ అధికారులు నిర్ణయించారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నుంచి జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఈ పద్ధతి ద్వారానే చెల్లింపులు సాగించాల్సి ఉంది. ఇంటి పన్నులు, కొళాయి చార్జీలు, జనన, మరణ, ధ్రువీకరణ కోసం చెల్లించే నగదు, లైసెన్స్ ఫీజులు, పంచాయతీ ఖాతాకు జమ చేయాలని ప్రచారం కూడా చేశారు. ఈ క్రమంలో ప్రతి పంచాయతీ ఎస్.బి.ఐ. కరెంట్ ఖాతాలు ప్రారంభించారు. అయినా ఫలితం నిష్ఫలం.

పంచాయితీ అధికారులు పాత పద్ధతి పాటిస్తుండడంతో జిల్లాలోని 6 వందల పంచాయతీల్లో 3 వేల లోపు జనాభా ఉంది. ఆయా పంచాయతీల ప్రజలు యూపీఐ ఐడి ద్వారా చెల్లింపులు చేయవచ్చు. వర్చువల్ పేమెంట్ అడ్రస్( క్యూఆర్ కోడ్) ద్వారా చరవాణిల నుంచే చెల్లింపులు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. మూడు వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీలు నాలుగు వందలు వరకు ఉన్నాయి. వీటిలో పాయింట్ ఆఫ్ సేల్ మిషన్( పి ఓ ఎస్) ద్వారా చెల్లింపులు చేయాలి. గ్రామ పంచాయతీ కార్యదర్శి అద్వర్యం లో ఎస్.బి.ఐ. లో కరెంట్ ఖాతాలు ప్రారంభించింది. ఆ ఖాతాకు వచ్చే నగదు ఏ రోజు కా రోజు కార్యదర్శి నుంచి ట్రెజరీకి చెల్లింపులు చేస్తారని ప్రకటించారు. కానీ పంచాయతీ అధికారులు పాత పద్ధతులకు అలవాటు పడి.. డిజిటల్ లావాదేవీలను నీరు కారుస్తున్నారు. అయినా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీయడంతో..

ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని జిల్లాల్లో ఆరా తీయగా పలు విషయాలు వెలుగు చూస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటి, కొళాయి పన్నుల ఆదాయం పక్కదారి పడుతోందనే విషయం బయటపడింది. కొన్ని పంచాయితీల పరిధిలో వివిధ రూపాల్లో చెల్లిస్తున్న డబ్బు పంచాయతీ ఖాతాల్లో జమ కావడం లేదని తేలింది. ఏలూరు జిల్లాలోనూ ఈ పరిస్థితి ఉందని గుర్తించినట్లు సమాచారం. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు పాత పద్ధతినే పాటిస్తున్నారని బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# రోడ్డు మరమ్మతులకు రూ.11.75 కోట్లు మంజూరు

పార్వతీపురం, సెప్టెంబర్ 18(నిజం చెపుతాం ప్రతినిధి) : రోడ్డు మరమ్మతులకు %శ్రీ% ప్రభుత్వం రూ.11.75 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు సంబంధించి రూ.11.75 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నెల 18వ తేదీన జి.ఓ ఆర్ టి సంఖ్య.53 జారీ చేసిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్టేట్ హైవే రోడ్‌లకు, జిల్లా ప్రధాన రహదారులకు అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లను చేపట్టుటకు రూ.290.40 కోట్ల మొత్తానికి పరిపాలనా అనుమతిని ఇచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 జూలై నెలలో భారీ వర్షాలు/వరదలు కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను ఇందులో చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు.



జిల్లాలో ప్రధాన జిల్లా రోడ్లు (ఎండీఆర్), స్టేట్ హైవే (ఎస్‌హెచ్) రోడ్ల అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ పనులకు రూ.11.75 కోట్లతో అంచనాలు సమర్పించగా ప్యాచ్ వర్క్స్ కింద రూ.2 కోట్లతో 72.76 కిలోమీటర్లు, అత్యవసర మరమ్మతుల కింద రూ .9.75 కోట్లతో 128.66 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. 85.88 కిలోమీటర్ల ఎస్‌హెచ్ మరమ్మతులు చేపట్టనుండగా అందులో 19 కిలోమీటర్లను రూ.61 లక్షలతో ప్యాచ్ వర్క్స్, 66.88 కిలోమీటర్లు రూ.4.60 కోట్లతో అత్యవసర మరమ్మతులు చేపట్టనున్నట్లు వివరించారు. ఎండీఆర్ కింద 115.53 కి.మీ మరమ్మతులు చేపట్టనుండగా అందులో ప్యాచ్ వర్క్స్ కింద రూ.1.39 కోట్లతో 53.76 కి.మీ.లు, రూ.5.15 కోట్లతో 61.78 కి.మీ.లను అత్యవసర మరమ్మతుల కింద చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 201.42 కిలో మీటర్లను మరమ్మతులు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన దేవస్థానం సిబ్బంది...



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి )19-సెప్టెంబర్

గుంటూరు జిల్లా ప్రధాన గ్రామంలో ని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము అర్చకులు ,వేద పారాయనదారులు కలిసి రూ. 74,116 వేలు గురువారం పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్యులు, ఉపప్రధాన అర్చకులు, అర్చకులువేద పారాయణ దారులు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 19) గూడెం కొత్తవిధి మండలంలోనిన్న అనగా తేదీ 18.09.2024 దిన సాయంత్రం మాకు రాబడిన ముందస్తు ఖచ్చితమైన సమాచారం మేరకు పాత విధి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేయుచుండగా దారకొండ వైపు నుంచి ఒక ముగ్గురు వ్యక్తులు రెండు పల్సర్ బైక్ ల మీద రాగా మేము వారిని తనిఖీలు చేయుటకు ఆపగా వారు తప్పించుకోవడానికి ప్రయత్నించారు వారిలో ఇద్దరిని పట్టుకోగా ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఆ ముగ్గురు వ్యక్తులు కూడా దారకొండకు చెందిన వివిధ గ్రామాల యొక్క యువతగా గుర్తించడమైనది. ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ కేసులో మొత్తం 22. 69 కేజీల గంజాయిని రెండు కాలేజీ బ్యాగులతో ఉన్నది మరియు వారి వద్ద నుండి రెండు బైకులను ఒక సెల్ ఫోను మరియు నగదు ను సీజు చేసి ముద్దాయిలు

1. కిముడు దొయితరి, %o/శీ%. బుద్ర, 19 సం.లు, చాకిరేవు గడ్డ గ్రామం, దారకొండ పంచాయతీ జీకే వీధి మండలం 2. అల్లంగి రాజేందర్, %o/శీ%. రాజు, 21 సం.లు, ఏనుగు బైలు గ్రామం దారకొండ పంచాయతీ జీకే వీధి మండలంవారిని రిమాండ్ నిమిత్తం పంపడమైనది ఎస్సై అప్పల సూరి తెలిపారు

## ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఫైల్స్ పరిశీలించిన సబ్ కలెక్టర్ సంజనాసింహ




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,, పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత ప్రభుత్వంలో ఇచ్చిన ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఫైల్స్ ను పరిశీలించారు. రైతులకు అసైన్డ్ భూములను సాగు చేసుకొనుటకు ప్రభుత్వం ఇచ్చిన భూముల దస్త్రాలను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి, కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

## మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి- -దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఏలూరు సెప్టెంబర్ 19( నిజం పత్రిక ప్రతినిధి) :

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం పెదపాడు మండలం కేంద్రంలో స్వచ్ఛభారత్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులతో కార్యాలయాల అధికారులతో, సిబ్బందితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 17 వ తేదీ నుండి అక్టోబర్ రెండు వరకు ప్రతి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ మోరు శ్రావణి, గారపాటి సీత, అక్కినేని వంశీ, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, మండల తహసిల్దార్ డీ ఎన్ వి డి ప్రసాద్ బాబు, మండల విద్యాశాఖ అధికారి సబ్బతి నరసింహమూర్తి, ఎలక్ట్రికల్ ఏఈ రాంబాబు, ఎండిఓ తేజ రతన్, తేజ రతన్, పంచాయతీ కార్యదర్శి వినోద్, సచివాలయ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ,ఐపిఎస్ .

- యువత సైబర్ వారియర్,యాంటీ నార్కోట్రిక్ టాస్క్ ఫోర్సు గా పనిచేయాలని పిలుపునిచ్చిన మన్యం జిల్లా ఎస్పీ.
- సైబర్ నేరం జరిగిన తరువాత భాదపడే కన్నా నేరం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం మిన్న...
- 1930, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్ధాలు గురించి పోస్టర్లను విడుదల చేసిన పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ...
- కొత్తగా ఏర్పాటుచేసిన చట్టం( బి.ఎన్.ఎస్ సెక్షన్ 40) ప్రకారం నేరాలు నియంత్రించుటలో ప్రతీ ఒక్కరు యూనిఫారం లేని పోలీస్ గా భాద్యతగా వ్యవహరించవచ్చు
- మీయొక్క చెరవాణీ యే మీయొక్క నిఘా నేత్రం
- ఫేక్ కాల్స్ వచినప్పుడు భయపడకుండా ప్రశ్నించే తత్వం అలవాటుచేసుకోవాలి

పార్వతీపురం సెప్టెంబరు 19(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ పార్వతీపురం పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో సమావేశం అయ్యి వారందరికి ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్ధాలకోసం అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సదుద్దేశంతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ మాట్లాడుతూ

సైబర్ నేరం అంటే ఏమిటి , సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హెూం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ ఓటిపి కానీ సి వి వి నంబర్స్ గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఏ1 టూల్,చాట్ జిపిటిల గురించి వివరిస్తూ అవి విజ్ఞానానికి ఎంత ఉపయోగమో వాటిని ఉపయోగించి అంతే అనర్ధాలకు పాల్పడుతున్నారని, నీరు లేకపోయినా వుంటారు కానీ ఇంటర్నెట్ లేకపోతే ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. దొంగతనాల వళ్ళ పోయే నగదు కంటే సైబర్ నేరాల వళ్ళ పోయే నగదు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని ,ఈ నేరానికి పాల్పడే వ్యక్తులు ఎక్కడనుండి చేస్తారో,ఎవరు చేస్తారో, వారి ఆచూకి తెలుసుకోవడం కష్టతరమని తెలియజేసారు, ముఖ్యంగా ఉత్తరభారతదేశం లోని జనతార గ్రామం నుండి ఈ సైబర్ క్రైమ్స్ కి ఎక్కువగా పాల్పడుతున్నారని వివో ఐపి, వీఐపీ కాల్స్ ద్వారా ఫోన్లు చేసి భయభ్రాంతులుకు గురి చేసి నగదును లూటీ చేస్తున్నారని చెప్పారు. సైబర్ క్రైమ్ కు గురి అయిన వెంటనే 1930కి కాల్ చేసి సమాచారాన్ని ఇవ్వడం వలన నేరాన్ని కొంతమేర నియంత్రించవచ్చు.ఎవరు తమ వ్యక్తిగత సమాచాచారం పంచుకోవద్దని,ఫేక్ కాల్స్ వచినప్పుడు భయపడకుండా ప్రశ్నించే తత్వం అలవాటుచేసుకోవాలి అని తెలియజేసారు.



అదేవిదంగా యువత మత్తుపదార్థాలకు బానిస కాకూడదని వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలియజేసారు. కొన్ని పాశ్చాత్య దేశాలు మత్తు పదార్థాలు వినియోగానికి అలవాటు పడి దేశ వినాశనానికి పాల్పడ్డారని తెలియజేస్తూ... మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, గంజాయి వాడకం వళ్ళ మెదడు అదీనంలో వుండదు దానివల్ల నేరాలకు పాల్పడి జీవితం నాశనం అవుతుందని, తక్కువ వయస్సు లో ఈ గంజాయికి అలవాటు పడడం వలన నేర ప్రవృత్తికి దోహదం చేస్తుందని మరియు సమాజంలో,కుటుంబం లో అప్రదిష్ట పాలవుతారని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను వివరించి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలనే "సంకల్పం" తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం అని వివరించారు. అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని,స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదర్థాలకు బానిస అయినట్టు తెలిసిన లేదా రవాణా,అమ్మకం, వినియోగం గురింఛి ఎటు వంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ లలో గాని లేదా 1972 కు గాని,100కు సమాచారం అందించాలని తెలియజేసారు.

అనంతరం విద్యార్థులు కూడా వారికీ ఎదురైనా సైబర్ క్రైమ్ సంఘటనలు గురించి అ ం ద ి ర ి క ి తెలియజేసారు....తదుపరి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్ధాలు గురించి పోస్టర్లను విడుదలచేసారు. మరియు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు చేసారు.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎస్.డి.పి.ఓ అంకిత సురాన,ఐపిఎస్ , పార్వతీపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారాయణ రావు, సోషల్ మీడియా %à% సైబర్ సెల్ సిఐ జి.డి.బాబు, పార్వతీపురం టౌన్ ఎస్ఐ లు ఎం.గోవింద్, సంతోషి కుమారి మరియు కళాశాల ప్రిన్సిపల్ సిఎచ్.చలపతిరావు. వైస్ ప్రిన్సిపల్ బి.శాంతికుమారి, ఎన్ సి సి ఆఫీసర్ డి.వి.వి.ఎస్.గుప్త ,కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతలో కురబుల గుడికట్ల పూజారుల ఆత్మీయ సమావేశం



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19 :

అనంతపురంలోని కనకదాస కల్యాణ మండపంలో గురువారం కుల కుల గుడి కట్ల పూజారుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుడి కట్ల పూజారులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తమకు గౌరవ వేదం కింద పదివేల ప్రకటించాలని డిమాండ్ చేశారు. పూజారి నారాయణస్వామి,కప్పాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19 :

అనంతపురంలో గురువారం జిల్లాలోని ఈడిగ సంగం నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మద్యం షాపులో 10% రిజర్వేషన్ కల్పించినందుకు కృతజ్ఞతగా ముఖ్య మంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని ఈడిగ సంఘం నాయకులు పెద్దయ్య, గోపాల్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం కాలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19:

అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నాకు దిగారు. బుక్కరాయసముద్రం మండలం కేకే అగ్రహారం, సంజీవ్ పురం గ్రామస్తులు సిపిఐ నాయకులతో కలిసి గురువారం ధర్నా చేశారు. తమ గ్రామాల్లో సాగు, త్రాగునీరు అందించాలని, బోరు, బావులు అడుగంటి పోయాయని వాపోయారు. పంట పొలాల్లో ఎండు ముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చెరువులు కుంటలుకు తుంగభద్ర జలాలు అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన సిపిఎం నాయకులు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19 :

అనంతపురంలోని సిపిఎం నాయకులు ఆర్థిక శాఖ మంత్రి పర్యావరణ కేశవ ని కలిశారు. శ్రీశైలం తుంగభద్ర జలాశయాలు నీటితో కలగాలాడుతున్న అనంతపురం జిల్లా రైతులకు సాగు, తాగునీరు విడుదల కావడం లేదని తెలిపారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19 :

అనంతపురం తాసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత వ్యవసాయ %ు% గ్రామీణ కార్మిక సంఘం నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఉపాధి హామీ పనులు వ్యవసాయ రంగంనికి అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో అనంతపురం సిపిఐ ( ఎం.ఎల్ ) లిబరేషన్ జిల్లా నాయకులు కామ్రేడ్ వలి, పరశురాముడు, సుజాత, వేమన శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బావన్నారాయన స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల పూజలు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 19 -సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలోని శ్రీ సాక్షి భావనా రాయణ స్వామి ఆలయంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూజలు నిర్వహించారు. గురువారం ఆలయాన్ని దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చకులు స్వామివారి వస్త్రాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ఆలయాలను మరింత అభివృద్ధి చేసి అర్చకులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఆయన వెంట పలువురు టీడీపీ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి.. ఫణి కుమార్..




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )19-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల సూపర్వైజర్స్, బి ఎల్ వో లకు సమీక్ష సమావేశం జరిగింది. పొన్నూరు ఎన్నికల అధికారి ఫణి కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన ఎన్నికల క్లెయిమ్స్ ను పరిష్కరించాలని ప్రతి ఒక్కరు హౌస్ టు హౌస్ విజిట్ చేసి సర్వే నూరు శాతం విజయవంతం చేయాలన్నారు. కొత్త ఓటర్లను గుర్తించాలన్నారు. ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి ఎమ్మెల్యే,దూళిపాళ్ల



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )19- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో పారిశుధ్యం, త్రాగు నీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అధికారులను ఆ దే శిం చా ర ు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్, శానిటేషన్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పట్టణంలో త్రాగునీరు పైపులైన్లను మరమ్మత్తులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. కమిషనర్ రమేష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురంలో సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం




నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 19 :

అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహణ.. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %ు% వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , ఐఏబి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ %ు% మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తదితరులు..ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజ, కన్వీనర్ మరియు హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్,హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ దేశేనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవోలు వసంత బాబు, రాణి సుస్మిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆయా శాఖల ఈఈలు, డిఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా కేబుల్ స్తంభం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం ఆలూరు గ్రామం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ప్రైవేటు కేబుల్ స్తంభం విరిగి పడి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. బలమైన గాలులు వీస్తే రోడ్డుపై స్తంభం పడి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగు రోజుల నుంచి కేబుల్ స్తంభం తీగలపై వేలాడుతున్న సంబంధిత కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత కేబుల్ యాజమాన్యం త్వరగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# 3వ వార్డులో పౌష్టికాహార మాసోత్సవాలు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని 3వ వార్డు భవన్నారాయణ స్వామి పేట ఎరుకులవాడ అంగన్వాడి కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు పాల్గొన్నారు. పొన్నూరు సెక్టార్ సూపర్వైజర్ శ్యామల పాల్గొని మాట్లాడుతూ గుడ్లు, పాలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవడం వలన గర్భిణీలు ,బాలింతలకు రక్తహీనత లోపం తగ్గుతుందని తద్వారా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా వివిధ రకాల పౌష్టికాహార తినుబండారాల స్టాల్స్ ప్రదర్శించారు. అంగన్వాడి కార్యకర్తలు సుకన్య, పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు, శ్రీనివాస్, ఏఎన్ఎం ఆశా వర్కర్ దీప్తి , గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో పోషక విలువలు ..సూపర్వైజర్ :పద్మావతి.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మామిళ్ళపల్లి సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. తద్వారా రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలతో పాటు పాలు ,గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ ప్రదర్శన చేసి పౌష్టికాహార మాసోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 19 నిజం చెపుతాం:

.గురువారం ఉదయం తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వే ఇన్చార్జి తాసిల్దార్ లాలూ ను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో సవరణ,మరణించిన వారి పేర్ల తొలగింపు,మార్పులు చేర్పుల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు 166 మంది మరణించిన వారి ని గుర్తించామని, పంచాయతీ సెక్రెటరీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం మరణించిన వారి ఓట్లను తొలగించామని, కలెక్టర్ ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు, కార్యస్తానా వివరాలు అడిగారు . హాజరు పట్టికను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఏ ఆర్ ఐ అజీజ్ ఉన్నిసా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ములుగు జిల్లాలోని మినీ ట్యాంక్ బండ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మినీ ట్యాంక్ బండ్ ముందస్తుగా బతకమ్మ పండుగ సంబరాలు ఆడిబిడ్డలకు ముందస్తుగా సంబరాలు జరిపే స్థలాన్ని మరియు ట్యాంక్ బండ్ ను పర్యవేక్షించారు. ట్యాంక్ బండ్ యొక్క విస్తీర్ణాన్ని ఎమ్మార్వో విజయభాస్కర్ ద్వారా తెలుసుకున్నారు ట్యాంక్ బండు అక్రమకు గురి కాకుండా చూడాలని అన్నారు. ముంధస్తు ఆడిబిడ్డలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 19 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం నిర్వాహకులు ఉచిత దుస్తులు పంపిణీ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సీతరాంపురం పాఠశాల సముదాయ ప్రధానో పాధ్యాయులు యం.రామచంద్రు మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బిషప్ యం.జాఖుబ్ ఎంతో దయార్ధ హృదయంతో సీతారాంపురం పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శ్రీ వేణు పాఠశాల ఉపాధ్యాయులు జి. మంగీలాల్,జె.వెంకటేశ్వరరావు, లింగాల మహేష్ గౌడ్, బి.వెంకటేశ్వరరావు,సందీప్ ఆదిలక్ష్మి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలి

### - బి.ఆర్.ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల, సెప్టెంబర్ 19(నిజం చెపుతాం )భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల సందర్శనలో భాగంగా గురువారం రోజున సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.పాఠశాల విద్యార్థులతో మరియు అధ్యాపక బృందంతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.పాఠశాల పర్యాయక ప్రాంతాన్ని సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకం బాగుందా లేదా అని మెను ప్రకారమే విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.విద్యార్థులు తమ సమస్యలను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం దృష్టికి తీసుకురావాలని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమస్యలు పరిష్కారం అయేలా చేస్తామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు కోడం వెంకటేష్, నరేష్, భాను,సాయి,తిరుపతి శ్రీనివాస్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్యమే మహాభాగ్యం - డాక్టర్ సంపత్ కుమార్

చందుర్తి సెప్టెంబర్ 19(నిజం న్యూస్): చంధుర్తి మండలం లోని రామరావు పల్లి గ్రామం లో డాక్టర్ సంపత్ కుమార్ గారి ఆధ్వర్యం లో హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామ ప్రజలకు టెస్తులు చేసి డెంగ్యూ, మలేరియా, సాధారణ జ్వరం వంటి వ్యాధుల మాత్రలను అందజేశారు. ఇందులో భాగంగా డా" సంపత్ గారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని రోజులుగా జ్వరాలు..డెంగ్యూ, మలేరియా, మరియు జలుబు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ఈ వ్యాధులు సాధారణంగా వాతావరణ మార్పుల వల్ల వస్తున్నాయని, ప్రజలు ఏం చింతించకుండ ధైర్యంగా వుండాలని మీరు మా వద్దకు వచ్చి తగిన టెస్టులు చెపించుకొని మాత్రలు తీసుకొని వాడుకుంటే సరిపోద్ది అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవీన్, ఏఎన్ఎం సుమంజలి, ఆశలు దేవిప్రియా, కవిత, మంజుల పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ముదిరాజ్ సంఘం టీం

చందుర్తి సెప్టెంబర్ 19( నిజం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన ఐరవేణి సత్తవ్వ వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చందుర్తి మండలం ముదిరాజ్ సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఐదు లీటర్ల నూనె కుటుంబ సభ్యులు ఐరవేణి రాజు, ఐరవేణి శివరాజు, హరీష్ లకు అందజేశారు. ఈ కార్యక్రమం లో చందుర్తి మండల ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి, ఉపాధ్యక్షుడు జంగిలి సురేష్, ప్రధాన కార్యదర్శి జీడి వెంకటేశం, మటకం దేవయ్య, పిట్టల రాజయ్య, తుపాకుల వెంకటి, కోరుట్ల లక్ష్మీరాజ్యం, చక్రాల మల్లయ్య, మామిడి లచ్చయ్య, సుతారి అరవింద్, రాజేందర్ కోలకాని, తిరుపతి, వంకాయల దేవయ్య, ఖాదరవేణి నర్సయ్య, రేగుల నారాయణ, పిట్టల అమర్, జంగా పెళ్లి కనకయ్య పాల్గొన్నారు.



## కల్వకుర్తి లో ఘనంగా మిలాద్ - ఉన్ - నబి ఉత్సవాలు...

### - అల్విజాన్ మస్జిద్ నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన్న ముస్లిం యువకులు.
### - మస్జిద్ ఆవరణలో పెద్ద ఎత్తున బ్లడ్ డొనేషన్ క్యాంప్, రక్తదానం చేసిన యువకులు.
### - అల్విజాన్ మస్జిద్ వద్ద అన్నదాన కార్యక్రమం.

కల్వకుర్తి పట్టణంలోని మిలాద్ - ఉన్ - నబి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అల్విజాన్ మస్జిద్ ను అలంకరించారు. అల్విజాన్ మస్జిద్ నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అల్విజాన్ మస్జిద్ ఆవరణలో రక్తదాన శిబిరం తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో భాగంగా పలుచోట్ల షర్బత్, బిస్కెట్లు పంపిణీ చేశారు.మీలాద్ అనునది మహమ్మదు ప్రవక్త జన్మదినోత్సవం. ఇది ఇస్లామీయ కేలండర్ లోని మూడవ నెల 'రబీఉల్-అవ్వల్' 12వ తేదీన వస్తుంది.మీలాదె నబి జరుపుకునే సాంప్రదాయం లో, మస్జిద్ లను అలంకరిస్తారు, మీలాద్ లను జరుపుకునే ప్రదేశాలను, మీలాద్ ఘర్ లనూ అలంకరిస్తారు. ముహమ్మద్ ప్రవక్త ప్రాశస్త్యాన్ని, జీవనగాథను, జీవనశైలి గురించి వర్ణిస్తారు. ఖసీదా బుర్దా (ముహమ్మద్ ప్రవక్త శ్లాఘన) లను పఠిస్తారు. దైవమార్గంలో ధనాన్ని ఇతరవస్తువులను ఖర్చు చేస్తారు. పిండి వంటకాలను తయారుచేసి పంచిపెడతారు. నాత్ క్వానీ (నాత్ లను పఠించడం లేదా రాగయుక్తంగా పాడడం)ప్రపంచ నలుమూలలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారు. దైవ ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవాన్ని విలాద్ అంటారు, అలాగే ముహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా, వీరి ప్రాశస్త్యాన్ని గాన రూపంలోనూ పాడతారు. ఈ పాటలనీ " మిలాద్ " అని అంటారు.ఈ మిలాద్ లలో ప్రవక్త జీవనం గూర్చి విపులంగా వివరిస్తారు. ముహమ్మద్ ప్రవక్త పూర్వీకులు,ముహమ్మద్ ప్రవక్త,ముహమ్మద్ ప్రవక్త జననం,హలీమా (దాయి) గురించి,బెదూయిన్ తెగల మధ్య ముహమ్మద్ ప్రవక్త,అబూతాలిబ్ యొక్క ఇస్రా మేరాజ్,హిరా గుహ, ప్రథమ సందేశం ఇస్లాంలో ప్రథమ ప్రవేశాలు హిజ్రత్ లేదా మదీనాకు వలసప్రవక్త మరణం అలాగే అనేక రకాలుగా ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో అనేక ప్రాంతాలలో ఈ ఉత్సవాలు పలు రకాలుగా జరుపుకుంటారు. ఆయా ప్రాంతాలలోని సభ్యతా సంస్కృతుల రీతులు కానవస్తాయి. ఈ కార్యక్రమంలో మక్సుద్,తాహిర్ అలీ, నాసర్ ఖాన్, యాహియా ఖాన్,ఖాన్ ఆసిఫ్, మజ్హార్, అషు, ఇషాక్, టాబ్రీజ్, యాసర్, అశ్వక్, జూనైద్, హకీమ్, రఫీ, ముక్తాదార్, ముజీబ్, రావుఫ్,పర్వేస్, మస్జిద్ కమిటీ సభ్యులు,ముస్లిం యువకులు,తదితరులు పాల్గొన్నారు.






## జెమిలి ఎన్నికలపై ప్రతిపక్షాల రాదంతం తగదు...

### - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్19భారతదేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశవ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించేందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వనపర్తి సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు, గౌతమ్ న్యూస్ నెట్వర్క్ ఇన్చార్జితో ఆయన కొద్దిసేపు ముచ్చటిస్తూ పలు విషయాలను చర్చించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సుభిక్షంగా గత పది సంవత్సరాల కాలం పాటు ఈ దేశ ప్రజలు సురక్షితంగా జీవించడానికి ప్రధాన కారణం భారతదేశంలో ప్రధానమంత్రి భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకుడు నరేంద్ర మోడీ కారణమని అన్నారు, గత పది సంవత్సరాల క్రితమే ఒకే దేశంలో ఒక ఎన్నిక ఒకే దేశంలో ఒకే రేషన్, ఒకే దేశంలో ఒకే ఓటర్ లిస్ట్ అనే సంకల్పంతో ఒక నినాదాలు పెట్టుకొని కంకణం కట్టుకొని పనిచేస్తూ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో నరేంద్ర మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ కేంద్ర క్యాబినెట్లో ఆమోదం తెలపడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు, దేశంలో ఒకేసారి ఒకే ఎన్నిక వస్తే మా బతుకులు చిత్రము అవుతాయని భావించిన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ యూపీఏ కూటమి భయ ప్రాంతాలకు గురవుతుందని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు, ఒకే ఎన్నిక వస్తే ఈ దేశంలో ప్రతిపక్ష పార్టీలకు మరగడ లేదని సంగతి గుర్తుంచుకొని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేయడం తగదని ఆయన ఈ సందర్భంగా హితవ్ పలికారు, భారతదేశ పురో అభివృద్ధి కోసం మోడీ చేస్తున్న సేవలను ప్రతిపక్ష పార్టీలు ప్రశంసిస్తూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ఎంత చేశారు, అంతే కదా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఈ దేశ భవిష్యత్తుకు పునాది గా మిగులుతుందని ఆర్థిక సంక్షోభంతో పాటు ఒకేసారి ఎన్నికల నిర్వహించడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడి రాబోయే రోజుల్లో అప్పుల దేశంగా లేకుండా ధనిక దేశంగా ప్రపంచం దేశాలలోని అగ్రగామి దేశంగా మిగులుతుందని అందువల్లనే వన్ నేషన్ వన్ ఎలక్షన్, తో పాటు వన్ నేషన్ వన్ రేషన్, వన్ ఓటర్ వన్ నేషన్ అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరు నిరాజనం పలకాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా సూచించారు, ఇప్పటికైనా దేశంలోని ప్రతిపక్ష పార్టీలు బిజెపి పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అభివృద్ధి కోసం సహకరించాలని ఈ దేశాన్ని అన్ని రంగాల్లో కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, రాజకీయ లబ్ధి కోసం ఏదో ఒకటి మాట్లాడినంత మాత్రాన దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీ వదిలిపెట్టకు తప్పదని నాలుగో సారి కూడా బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు,

## విగ్నేశ్వర విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

మధిర, సెప్టెంబర్ 19. నిజం చెపుతా%శీ%: మధిర మండలం, మర్లపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన, విగ్నేశ్వర విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మాజీ జడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం, మాజీ సొసైటీ చైర్మన్ రంగా అప్పారావు .మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు . కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు . సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు యన్నం కోటేశ్వరరావు పత్తేపరపు సంగయ్య . ఆది మూలం శ్రీనివాస్. ఎస్కె జాకీర్ హుస్సేన్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



## ఏడుకొండల వెంకన్న స్వామి దర్శనానికి ఏడవసారి

### - భద్రాచలం నుండి వెంకటాచలం వరకు 7వ రామన్న- వెంకన్న పాదయాత్ర

భద్రాచలం సెప్టెంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంభద్రాద్రి రామయ్య ను దర్శించుకుని భద్రాద్రి రామయ్య వద్ద నుంచి వెంకటాచలం వరకు 7వ రామన్న వెంకన్న మహా పాదయాత్రను ప్రారంభించిన త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ప్రారంభించారు భద్రాచలం నుంచి వెంకటచలం వరకు ఈ పాదయాత్ర సాగుతుందని తెలిపారు 2004వ సంవత్సరం నుంచి పాదయాత్ర చేస్తున్నామని ఇప్పటివరకు ఆరుసార్లు పూర్తి చేసి ఏడవ సారి కూడా పాదయాత్ర ప్రారంభించామని తెలిపారుఅందరూ బాగుండాలి అందులో మేముండాలి అనే ఆలోచనతో మేము ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలిపారుఈ పాదయాత్రలో త్రివేణి కృష్ణవేణి కుటుంబ సభ్యులు సిబ్బంది శ్రేయోభిలాషులు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు.




## కాంగ్రెస్ పాలనలో రెండు నెలల్లోనే మూడుసార్లు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అరెస్ట్

కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 19 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): -కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజా పాలనలో రెండు నెలల్లోనే మూడుసార్లు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ ముందస్తుగా అరెస్టు అయ్యారు. నేడు రుణమాఫీ కానీ రైతులు చలో ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ విషయంలో కూడా ఆయనను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఉదయాన్నే ఆయన తన పంట పొలానికి వెళ్తున్న మార్గ మధ్యలోనే కడ్తాల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ప్రజా పాలన అంటే ప్రజల తరఫున పోరాడే ప్రజా నాయకులను అరెస్టులు చేయడమేన అని ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ ప్రజా పాలన ముసుగులో నడుపుతున్న ప్రతిపక్ష నాయకుల పై నియంత పాలన నడుపుతున్నారని ఆరోపించారు. తమ దొంగ పాలనను తెలంగాణలో ప్రజలంతా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు అరెస్ట్ అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సువాలి, పంతు నాయక్, సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రియా, రమేష్ నాయకులు,చందు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## బుద్దారంలో ఘనంగా గణపతి ఉత్సవాలు నిర్వహించిన రోరింగ్ లయన్స్ యూత్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19 బుద్దారం గ్రామంలోని హరిజన వాడలో రోరింగ్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలను నిర్వహించారు.. ప్రతి రోజు వినాయక విగ్రహం దగ్గర వచ్చే భక్తులకు కమిటీ సభ్యులు అన్న దాతలతో కలసి అన్నదానం చేయడం జరిగింది..కాలనీలోని మహిళలు రోజూ రాత్రి సమయంలో బతుకమ్మలు,బొడ్డెమ్మలు వేస్తూ భజన కార్యక్రమాలు మరియు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం మండపం దగ్గరకు వచ్చి సహకరించిన వారికి కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు.అనంతరం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు మునేష్,వంశీ, తరుణ్,రాజు,ప్రసాద్,అశోక్,లోకేష్,బాలరాజు, శివ,సాయి,కురుమూర్తి,పృథ్వి పురుషోత్తం,ప్రవీణ్, నాగరాజు, శివ ప్రసాద్,పవన్, కళ్యాణ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలన్న రైతులను అరెస్ట్ చేయడాన్ని ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19అసలు రాష్ట్రంలో రూ. 2 లక్షల రుణమాఫీ జరగలేదుచేసింది ఇప్పటి వరకు రాష్ట్రంలో కేవలం రూ.లక్ష 99,999 రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేశారురుణమాఫీ అమలును ప్రశ్నించిన రైతులను అరెస్ట్ చేస్తారా రూ. 2 లక్షల రుణమాఫీ ఆగస్ట్ 15 వరకు చేస్తామని ప్రకటించింది రేవంత్ రూ. 2 లక్షల రుణమాఫీ అయిపోయింది అని ఆగస్ట్ 15 సాక్షిగా ప్రకటించింది రేవంత్అరచేతిలో స్వర్గం చూయించి అధికారం దక్కించుకున్నారు.. 2 లక్షల రుణమాఫీ కోసం రైతులు, అంతకు మించిన దానికి వడ్డీ కట్టి రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారురేవంత్ వ్యవహారం పిల్లికి చెలగాటం .. రైతులకు ప్రాణసంకటంలా మారిందిఅందుకే రాష్ట్రంలో రైతులు స్వచ్ఛంధంగా నిలదీస్తున్నారుఅయినా వారిని ప్రజాభవన్ లో కనీసం వినతిపత్రం ఇవ్వనివ్వడం లేదు. ఇది ప్రజా పాలన .. ప్రజా వ్యతిరేక పాలనా ?రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ఒక ప్రకటనలో ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




## సింగరేణి వార్షిక క్రీడలు ప్రారంభం



మంచిర్యాల శ్రీరాంపూర్ (నిజం చెప్తాం) సెప్టెంబర్ 19 సింగరేణి లెవల్లో జరిగే వార్షిక క్రీడలలో భాగంగా ఈరోజు శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం నందు వాలీబాల్ క్రీడను ప్రారంభించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆనందాన్ని కలగజేస్తాయని సింగరేణి క్రీడలకు క్రీడాకారులకు ఎంతో గుర్తింపునిస్తూ ప్రోత్సహిస్తుందని తెలియపరచడం జరిగింది స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ అన్ని డివిజన్లు కలిసి ఆరు టీములుగా విభజించి వారికి క్రీడలు నిర్వహించి ఇందులో సెలెక్ట్ అయిన వారిని కోల్ ఇండియా స్థాయికి తీసుకపోవటం జరుగుతుందని వివరించారు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సీఎంఓఏ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా ఎస్ఓటు జిఎం సత్యనారాయన ఆనెబుల్ సెక్రెటరీ సుజన్ పాల్ స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ కోఆర్డినేటర్ నరసయ్య టీం జనరల్ కెప్టెన్ శ్రీనివాస్ వాలీబాల్ కెప్టెన్ శ్రీరాంపూర్ చిన్నన్న సురేష్ రమేష్ సదయ్య చారి కార్తీక్ రాజేశం నరేందర్ ప్రసాద్ తులసిరామ్ బెల్లం తిరుపతి శశి హరీష్ రాజకుమార్ మరియు వివిధ ఏరియాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొనడం జరిగింది

# గోదావరిఖని: పేరుకే గుర్తింపు సంఘం చేసింది ఏమీ లేదు: ఐఎన్టియుసి




రామగుండం సెప్టెంబర్ 19, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో సింగరేణిలో పేరుకే గుర్తింపు సంఘంగా కొనసాగుతుందని, సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో చేసింది ఏమీ లేదని ఐ ఎన్ టీ యు సి నాయకులు నరసింహారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాతినిధ్య సంఘంగా కొనసాగుతున్న తాము ఇటీవల యాజమాన్యంతో త్రైపాక్షిక మీటింగ్ ఏర్పాటు చేసి కొంతవరకు కార్మికుల సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు. గుర్తింపు సంఘం అని ఎన్నుకున్న వారు సింగరేణి కార్మికులకు ఎటువంటి పనులు చేయలేదని నాయకుల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో..నాయకులు దాస్,సదానందం,కృష్ణ పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ ప్రారంభించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా భుక్యా మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19,( నిజం న్యూస్) మానుకోట పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి ట్రాక్ ను ఓపెన్ చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,మనం బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటది. ఎంతోమంది ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ఉదయాన్నే గ్రౌండ్ కొచ్చి జాగింగ్, వాకింగ్ చేస్తూ ఉంటారు. ఇటువంటి తరుణంలో నన్ను ఎంతో నమ్మకంతో గెలిపించిన ఈ మహబూబాబాద్ ప్రజానీకానికి, మనం ఏదైనా చేస్తే భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని దాని నిమిత్తం వెంటనే ఎంత ఖర్చయినా సరే ఈ వాకింగ్ ట్రాక్ ను, అదేవిధంగా పక్కన మరుగుదొడ్ల నిర్మాణం తప్పకుండా చేస్తానని మాట్లాడడం జరిగింది. అనంతరం ఇతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరు కూడా పాల్గొనిఎమ్మెల్యే కి పుష్ప గుచ్ఛిమిర్చి శాల తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఘణపురపు అంజయ్య,వార్డ్ కౌన్సిలర్ పోతురాజు,స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డ్ నాయకులు సీనియర్ నాయకులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# జర్నలిస్ట్ లావుడ్యా రాము నాయక్ కు మాతృవియోగం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19,( నిజం న్యూస్) ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్నలిస్ట్ లావుడ్యా రామునాయక్ తల్లి లావుడ్యా సోని అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుది శ్వాస విడిచారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడతండాలో సోనిఅమ్మ మృతదేహానికి గురువారం పూలమాలలు వేసి టియుడబ్ల్యూజే(ఐజేయు), టిడబ్ల్యూజేఏ జర్నలిస్ట్ యూనియన్ పక్షాన నివాళులు అర్పించడం జరిగింది. సోనిఅమ్మకు అశృనివాళి అర్పించిన వారిలో. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, టిడబ్ల్యూజేఏ జిల్లాఅధ్యక్షులు తేజావత్ రవి, జిల్లాప్రధానకార్యదర్శి లక్ష్మణ్ నాయక్, జిల్లావర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్,టియుడబ్ల్యూజే(ఐజేయు)కురవిమండలఅధ్యక్షులు గుంటి సురేష్, గూడూరు మండల అధ్యక్షులు యాకాంబ్రం, కురవి మండల ప్రధానకార్యదర్శి ప్రమోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



రామగుండం సెప్టెంబర్ 19, నిజం న్యూస్. గోదావరిఖనిలో కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు. గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారావు,శ్రీనివాస్ ఆధ్వర్యంలో...నాయకులు ఏఐసీసీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ...రామగుండం కార్పొరేషన్ కార్యాలయం టీ జంక్షన్ రాజీవ్ రహదారి వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై బిజెపి నేతలు ఇష్టానుసారంగా మాట్లాడటం పట్ల,బిజెపి పార్టీ నేతల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ రహదారికి అడ్డంగా..కూర్చొని నినాదాలు చేస్తూ,ధర్నాకు దిగారు. బిజెపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అనిల్ కుమార్,మహంకాళి స్వామి ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ధర్నాని విజయవంతం చేశారు.

# అధికారులు ప్రజలతో మమేకమైన అంకితభావంతో పని చేయాలి

**- భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.**

**- ఫ్లడ్ నివారణకు పక్కా ప్రణాళికతో అధికారుల కమిటీ వేయాలి.**

**- వరద బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, ఉద్యోగులు, జిల్లా యంత్రాంగం, పోలీస్ సేవలు మరువలేనివి.**

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19,( నిజం న్యూస్)జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు,వరదల కారణంగా తీసుకున్న చర్యలు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, (సీతక్క) పాల్గొన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,లు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో, మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాలు,వరదల కారణంగా నష్ట పోయినా బాధితులకు కోసం అధికారులు అంకితభవంతో పనిచేసి వారికి మనోధర్యం కల్పించాలని కోరారు,దెబ్బతిన్న (15) ఆర్అండ్ బీ రహదారులు, నేషనల్ హైవే లు వెంటనే మరమత్తులు చేపట్టి అవసరం ఉన్న చోట వంతెనలు నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయలన్నారు,ఇరిగేషన్ జిల్లాలో (136) చెరువులు నష్టం జరిగినవి కొన్ని చెరువులు మరమత్తులు చేశారని, మిగిలిన చెరువుల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు,జిల్లాలో (2196) విద్యుత్ పోల్లు నష్టం జరిగాయనీ, 1400, స్తంభాలు నూతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన ట్రాన్స్ఫార్మర్స్ , తదితర సౌకర్యాలుకల్పించాలన్నారు,వ్యవసాయం,ఉద్యానవనం పంటల నష్టం వివరాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలన్నారు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ 1160 , వైద్య శిబిరాలు నిర్వహించి,19, వేల 724, ల ఫీవర్ సర్వే నిర్వహించి గుర్తించామని, వెంటనే వారికి కావలసిన మందులు పంపిణీ చేసి,వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు,ముందస్తు కమిటీలు వేసుకొని వరదలు నుండి ఎలా బయటపడాలో (ఫ్లడ్ మ్యాప్ బుక్) సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను కోరారు, తద్వారా వరదల ప్రభావం నుండి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు, సీతారాం నాయక్ తండ, అవిలాల లో సూచించిన కాలనీలను తరలించేందుకు అధికారులు సర్వేలు నిర్వహించాలన్నారు, చెరువులు, కుంటలు, వాగులు, ప్రాంతం అయితే మనకే ప్రమాదమని వాటిని కాపాడుకునేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం, చేసిన సేవలు మరువలేనివనిఅభినందించారు,కొత్తగూడా, గంగారం మండలాల్లో ప్రజల సౌకర్యార్థం సెల్ ఫోన్ టవర్లు నిర్మించడం జరిగిందని అందుకు సంబంధించిన సిగ్నల్స్ గురించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఏడు గ్రామాలలో విద్యుత్, తాగునీరు, రోడ్లమరమ్మత్తులు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహించాలని సూచించారు,జిల్లాలోని బ్యాంకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలను అందించాలని సూచించారు, వరద బాధితులకు చివరి వరకు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, అధికారులు క్షేత్రస్థాయిలో మరొక్కసారి సర్వే నిర్వహించి పూర్తి వివరాలను నివేదికను సిద్ధం చేయాలన్నారు,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అధికారులకు తగు సూచనలు చేశారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు వారి వారి శాఖల వారీగా నష్టపోయిన ఫోటోల వివరాలను మంత్రి కి చూపించారు,

# మెడికల్ కళాశాల తెచ్చిన మాపై నిర్బందమా..?

# అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం..

**- పరిపాలన చేతకాక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ అరెస్ట్ ల డ్రామా..**

**-మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి..**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 19(నిజం న్యూస్ )హౌజ్ అరెస్ట్,నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ అరెస్ట్ లపై నల్లబెల్లిలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి..లి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు గార్ల సహకారంతో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ కోరిక మేరకు వరంగల్ జిల్లాకు సంబందించిన జిల్లా స్థాయి ఆసుపత్రి నర్సంపేటకు కావాలని కోరటం జరిగింది..ప్రజలకు నాణ్యమైన వైద్యం కోసం ముందు చూపుతో ఆనాడే జిల్లా ఆసుపత్రి తీసుకురావటం జరిగింది. ప్రభుత్వానికి స్థలాన్నిచ్చి 183 కోట్ల రూపాయల మంజూరీ తీసుకొచ్చి,టెండర్లు పిలిచి,భూ యజమానులతో సమన్వయం చేసుకుని,వారి కుటుంబాలకు ఉద్యోగ ఉపాది కల్పిస్తామని మాట ఇచ్చి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది.దూరదృష్టితో ఆలోచించాం కాబట్టే ఇంతటి విజయం సాదించాం..జిల్లా ఆసుపత్రి ఉంటే మెడికల్ కళాశాల వస్తుందనే ఆలోచనలు ఫలించాయి..జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ గారిఆలోచనతో వరంగల్ జిల్లాకు సంబందించిన మెడికల్ కళాశాల నర్సంపేటకు రావాలని,అందుకు ముందస్తు అన్ని రకాల వసతులతో కూడిన పీజి ,జిల్లా ఆసుపత్రి నిర్మితమై ఉంది కాబట్టి మెడికల్ కళాశాల ఇవ్వాలని ఆనాడు కోరటం జరిగింది. నా కల నెరవేరింది.మెడికల్ కళాశాల మంజూరీ వచ్చింది.పూర్తి అయ్యింది..ప్రభుత్వాలు మారినా పాలన నిరంతరం అయింది.అన్ని రకాల అనుమతులతో కూడిన మెడికల్ కళాశాల ప్రారంభించడం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దక్కిన అరుదైన గౌరవంగా బీఆర్ఎస్ పార్టీ బావిస్తుంది అని వారు అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వాన్ని నడపడం రాక,వాళ్ళు చేసిందేమి లేక వాళ్ళ ఫేయిల్యూర్స్ ను ప్రజలు గ్రహిస్తున్నారనే ఉద్దేశ్యంతో అర్ధరాత్రి అక్రమ అరెస్ట్ లకు తెరలేపింది.నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిదులను,నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించారు..కొందరిని పక్క నియోజకవర్గ పోలిస్ స్టేషన్లలో బందించారు..ఈ నిర్బందకాండ ను తీవ్రంగా ఖండిస్తున్నాం.అని వారు అన్నారు మెడికల్ కళాశాలకు కర్త,కర్మ,క్రియ నేను..నల్లబెల్లిలో నా ఇంట్లో ఉన్న నన్ను పోలీసులు గృహనిర్భందం చేయడం హేయనీయం.జిల్లా ఆసుపత్రి రావటం ,మెడికల్ కళాశాల పూర్తవటం తాను దానికి ఆద్యుడనైనప్పటికి ప్రభుత్వం మారినా మెడికల్ కళాశాల కోసం ఉత్సవాలు జరిపాం,స్వాగతించాం. ఎక్కడా బీఆర్ఎస్ పార్టీ నిరసన తెలపలేదు.మేమే పండుగ వాతావరణానికి పిలుపునిచ్చాక,శుభాకాంక్షలు తెలిపిన తర్వాత మమ్మల్ని అక్రమంగా ఎందుకు నిర్బందించి అవమానిస్తున్నారో కాంగ్రేస్ మంత్రులు సమాదానం చెప్పాలి..?కాంగ్రేస్ కుట్రలకు తెరలేపిందనటానికి ఇది నిదర్శనం..నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా లేఖ రాయటం జరిగింది.. మేం తెచ్చిన పథకాలు,నిదులు నిల్వ ఉండి వృదాగా పోతున్నాయి,మెడికల్ కళాశాలకు సంబందించి 100 కోట్ల నిదులు మాత్రమే ఖర్చు అయ్యాయి. ఇంకా 183 కోట్లు ఇతర పనుల కోసం టెండర్లు పిలవాల్సి ఉంది. 50 సీట్లతో కూడిన మెడికల్ కళాశాలకు మాత్రమే మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చింది..భవిష్యత్ లో 150 సీట్లకు అనుమతి వస్తుంది..నర్సంపేటలో రోడ్లు రద్దవుతున్నయ్,అనేక రకమైన అభివృద్ధి పనులు రద్దవుతున్నయ్.ఈ నియోజకవర్గానికి వచ్చి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టిపెట్టండి,సమీక్ష జరపండి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ రాయటం జరిగింది.రాజకీయాలకు సమయం కాదు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం అని ప్రకటించడం జరిగింది.ఎవరూ ఏ పిలుపునివ్వలేదు,రాజకీయాల గురించి మాట్లాడలేదు.విమర్శ కూడా చేయలేదు..ఏ కారణం చేత అరెస్ట్ లు,నిర్బందాలు చేసారో వారు సమాదానం చెప్పాలి..బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతో వచ్చిన మెడికల్ కళాశాల,జిల్లా ఆసుపత్రి నిర్మాణం..దానికోసం గొప్ప సహాయం చేసిన వ్యాపారవెత్త దొడ్డా మోహన్ రావు , త్యాగాలు చేసిన రైతుల కుటుంబాలను గౌరవించుకోవాల్సిన పండుగ ఈ రోజు,ఈ ప్రాంతంలో సేవలందించిన వైద్యులను సన్మానించుకునే సందర్భం ఇది.రాష్ట్రంలోనే అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్న ఏకైక నియోజకవర్గంగా నర్సంపేటను తీర్చిదిద్దాం..ఈ ప్రాంత విద్యకు సహకరించిన,మేదావులను సన్మానించుకోవాల్సిన సందర్బం ఇది..అవి మరచి మెడికల్ కళాశాల తెచ్చిన మా పార్టీ ప్రతినిదులను ఎందుకు అరెస్ట్ చేసారో మంత్రులు సమాదానం చెప్పాలి.– 5 ఏండ్లలో నియోజకవర్గం ప్రశాంతంగా ఉంది.నిర్బంద రాజకీయాలు,కక్ష రాజకీయాలు మేమేనాడు చేయలేదు..మార్పులో బాగంగా నిర్బంధ పాలనకు తెరతీసింది కాంగ్రేస్ ప్రభుత్వం..ప్రజాపాలన పేరుతో జరుగుతున్న అక్రమ నిర్బందాలు,గాడితప్పిన పాలనపై ప్రజలు బుద్ధి చెప్పాలి అని వారు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులత రవి**

**- జన వికాస సంస్థ, శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్స్ చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**


డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 19 నిజం న్యూస్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులుత రవి అన్నారు. గురువారం మానుకోట జిల్లా మరిపెడ గ్రామంలో జన వికాస సంస్థ, శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబిబిఎస్ డాక్టర్ గుగులోతు రవికుమార్, శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మరియు ప్రథం ఏడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతు సీజనల్ వ్యాధుల పట్లు అపుమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ దారవత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని, ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని, నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు. మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే, కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు. ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే, కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ – ఆప్తమాలాజిస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్, సరిత శ్రీహరి సింగ్ ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మానుకోట జిల్లా కోఆర్డినేటర్, ఏఎన్ఎం నాగమణి, సాయిశ్రీ, నర్సుచాయ్, సహ–కో. కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికిన ఉపేంద్ర, గుగులోతు నీలా, ఉప్పరి భారతమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గోన్నారు.






## తొర్రూరు ఆసుపత్రుల లో ఆకస్మిక తనిఖీలు

### - డాక్టర్ సారంగం. మాత శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్19, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా లోతొర్రూరులోని ఆసుపత్రులలో మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, గురువారం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నెం. చిరునామా, ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల వారు అందించే సేవలకు తీసుకునే రుసుమును ధరల పట్టికరూపంలో అందరికీ కనిపించే విధముగా ఆసుపత్రి ఆవరణ లో ప్రదర్శించాలని16 ఫామ్ %-%ఎఫ్ రికార్డులు సక్రమంగా ఉండాలని ప్రతి నెల 5 వ తేదీ లోపల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంనకు ఖచ్చితంగా పంపించాలని ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటిపి నియమకాలకు వ్యతిరేకంగా అబార్షన్ లు చేయకూడదని, అలాగే సాధారణ ప్రసవాల రేటు పెంచాలని, ఆయన అన్నారు. ఆసుపత్రులలో పిల్లల మరణాలు, మాతృ మరణాలు సంభవించినట్లైతే వివరాలనుకార్యాలయంలోఅందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాదారణ ప్రసవం గూర్చి ముందు నుండే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, అరుణ్ లు పాల్గొన్నారు.

## గంగాదేవి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేత



రామగుండం సెప్టెంబర్ 19, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:గోదావరిఖని పట్టణానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ బల్ల గంగాదేవి,విధులు నిర్వహిస్తూ ఇటీవల మృత్యువాత చెందారు. వారి కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి,కందుల సంధ్యారాణి పోచం దంపతులు పరామర్శించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న గంగాదేవి దేశ సేవలో విధులు నిర్వహిస్తూ.. ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సేవ కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో... త్యాగమూర్తులకి ఇదే మా వందనాలు అంటూ.. నివాళులర్పించారు.

## పైడాకుల అశోక్ జన్మదిన వేడుకను నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు...

### - కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.



మంగపేట,సెప్టెంబర్,19 (నిజం న్యూస్) మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జిల్లా మండల నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.కష్టసుఖాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు సేవ చేస్తున్న మనసున్న నాయకుడు పైడాకుల అశోక్ ని అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పుట్టినరోజు సందర్బంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులతో మండలం లోని కస్తూరిబా వృద్ధాశ్రమానికి వెళ్లి క్వింటా బియ్యం మరియు పండ్లను వృద్దులకు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లి అనారోగ్యం తో ఉన్నవారిని పరామర్శించి వారికీ పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో మండలం లోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన శవానికి అబులెన్స్ సౌకర్యం లేకపాయే..



### - భూక్య జంపన్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు..

మంగపేట,సెప్టెంబర్,19 (నిజం న్యూస్)78 ఏండ్లు స్వాతంత్ర భారత దేశంలో ఇంకా మారని పరిస్థితి కారణం పాలించే పరిపాలకులది కదా..?గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వం కనీసం అబులెన్స్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటువరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో గీతిక అనే అమ్మాయి ఏటూరునాగారం మండలం గ్రామం ఆకులవారిఘానాపురం 6 సంవత్సరాల వయస్సు గల అమ్మాయి హాస్పిటల్ లో మరణించగా వారి శవాన్ని ఇంటికి తీసుకెళ్దామంటే లికనీసం అబులెన్స్ సౌకర్యం లేకపోవడం చూసి చలించి పోయిన భూక్య జంపన్న తమ కుటుంబానికి అండగా నిలబడి ప్రవేట్ అబులెన్స్ లో తమ సొంత ఖర్చులతో శవాన్ని ఇంటికి పంపించడం జరిగింది..

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన రామగుండం సీపీ



రామగుండం సెప్టెంబర్ 19, నిజం న్యూస్. ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలని మత పెద్దలకు సూచన:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి తెలిపారు. ఈరోజు పెద్దపల్లి పట్టణం లో సీపీ సందర్శించి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లు ను పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,ఇతర పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి, ప్రశాంతమైన వాతావరణం లో ర్యాలీ నిర్వహించాలని సూచించారు.రెండు రోజుల కిందట శాంతియుత వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో పోలీసులు సక్సెస్ అయ్యారని,అదే స్పూర్తితో మిలాద్-ఉన్-నబీ ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ర్యాలీ తీసే మార్గాలను ముందుగానే తెలుసుకొని,ఆ మార్గాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్త్ ఏర్పాటు జరిగింది అన్నారు. సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పీఆర్టీయూ మండల శాఖ ఎన్నికలు




నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 18(నిజం న్యూస్ ) ప్రోగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) నర్సంపేట మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. 2024-26 రెండు సంవత్సరాల వ్యవధి కాలపరిమితి కలిగిన ఈ కార్యవర్గానికి నూతన అధ్యక్షునిగా కోడం సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా శీలం మల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ గఫర్, హాయ్ హాయ్ మాజీ జిల్లా అధ్యక్షులు శాన ఉమామహేశ్వర్, పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక సభ్యులు వెంకటరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వము సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సెకండరీ స్థాయిలో సీసీఈ పరీక్షా విధానాన్ని తొలగించి, పాత పరీక్షా విధానాన్ని ప్రవేశపెట్టాలని తీర్మానం చేశారు. వీటితో పాటుగా పెండింగ్లో ఉన్న డిఏలు వెంటనే మంజూరు చేయాలని, నూతన పీఆర్సీ ని 50 శాతం ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగులు వారి గ్రాట్యూటీ, కమ్యూనిటీషన్లో చెల్లింపులలో ఆలస్యం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రిటైర్ అయిన వారంలోపే అన్ని చెల్లింపులు ఉద్యోగులకు అందాలని తీర్మానించినట్లు తెలిపారు.

## నర్సంపేటలో బీసీ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

### - విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ చెల్లించాలని వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బీసీ నాయకులను అరెస్టులు చేయించడం దారుణం

### - బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 19(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విద్యార్థుల ఉపకార వేతనాలను చెల్లించాలని వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాల నుండి విద్యార్థుల ఉపకార వేతనాలు (ఫీజు రియేంబర్స్ మెంట్) లను ఇవ్వకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని నర్సంపేట కు వచ్చిన రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన మమ్మల్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి నర్సంపేట పోలీసు స్టేషన్ కు తరలించడం మరీ దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాది ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న వారిని పోలీసులతో అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అంటే ఇదేనా అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలను తక్షణమే పరిష్కరించి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నర్సంపేట కు వచ్చిన మంత్రులు వెళ్లిన తర్వాత స్వంత పూచికత్తుతో విడుదల చేశారని తెలిపారు.

## దివ్యాంగులు, వయోవృద్ధుల పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ములుగు జిల్లా ఆదేశాల మేరకు, ములుగు జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సంధర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు గ 17.09.2024 న తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన వయోవృద్ధులు ఈ నెల 25 సాయంత్రం 5.00 గంటల లోపు హైదరాబాద్ మలక్ పేటలోని నల్గొండ క్రాస్ రోడ్డు బస్ స్టాప్ ప్రక్కన ఉన్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరిల కొరకు అర్హత మరియు ఇతర వివరములకై %ఓఓఓ.ఓఎంష్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ% డిపార్ట్మెంట్ వెబ్ సైట్ చూడగలరని జిల్లా సంక్షేమాధికారిణి ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## ఓటర్ జాబితాలో తప్పులను సరిచేయాలి



ఏటూరునాగారం సెప్టెంబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరు నాగారం మండలంలో ఆయా గ్రామ పంచాయతీల వారీగా నేడు గురు వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఓటర్ జాబితా ప్రదర్శన పై పలు రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయ సేకరణ చేపట్టారు.ఆయా గ్రామ పంచాయతీల వారీగా చేపట్టిన ఓటర్ జాబితా తప్పుల తడాఖా ఉందని వెంటనే ఓటర్ జాబితాలను పూర్తిస్థాయిలో సవరణ చేయాలని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సూచించారు. ఏటూరు నాగారం గ్రామపంచాయతీ పరిధిలో 16 వార్డులు పూర్తిస్థాయిలో తప్పులు దొర్లాయని వెంటనే అన్ని వార్డులుగా తప్పులను సరిచేయాలని ఏటూరు నాగారం గ్రామపంచాయతీ అధికారులకు టిఎంఎం ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్. తదితరులు పూర్వకంగా వినతిపత్రం అందజేశారు. తప్పులు దొర్లిన ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పులు దొర్లిన విధానంను. సరిచేయాల్సిన తీరును అధికారులకు సూచించారు. అత్యధిక ఓటర్లు కలిగిన వార్డులను సైతం వేరే వార్డులకు మార్చి ఓటర్లను అయోమయానికి గురిచేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీలో కార్యదర్శులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయి వివాహానికి సామగ్రి అందజేత



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 19 నిజం న్యూస్ నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం అమ్మాయిల వివాహానికి మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు లో ఉన్న మస్జిద్ యే రహమానియా లో 50 వేలు విలువ చేసే పెండ్లి సామగ్రి నికేకే ఇన్ఫ్రా, రియల్ ఎస్టేట్ అండ్ కెన్స్ట్రక్షన్ ఖలీల్,ఖాదర్ బ్రదర్స్, వసీం,మరియు ఫ్రూట్ అప్సర్ లు అందజేశారు. ఖమ్మం జిల్లా దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన మహబుబ్బి, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నాసియా,లు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. రెండు కుటుంబాలకు చెందిన ముస్లిం అమ్మాయిల వివాహం ఉన్నందున ఆ విషయాన్ని తెలుసుకున్న వారు రూ 50 వేలు విలువ చేసే ఇంటి సామగ్రి,ఫర్నిచర్, బీరువా,కులర్,డ్రెస్సింగ్ టేబుల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, సర్వర్, యాకుబ్ పాషా,లతీఫ్ ,జహింగిర్ సాబ్, మోజాన్ సత్తార్, ఖాజా, ఆవేజ్ ,అఫ్రోజ్, సాలిక్,ఇద్దయ్య,ఫైర్ పాషా,రేగ్సీన్ మహుబూబ్, గౌస్,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా గంగరబోయిన రఘు.




కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 19: ఇటీవల కాలంలో కురిసిన భారీ నుండి అతిభారీ వర్షాల వలన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు గ్రామం రావిరాల లో నివసించే ప్రజలు వరద ఉధృతికి సర్వం కోల్పోయారు విషయం తెలుసుకున్న కురవి కి చెందిన యువకుడు ఇన్నాగ్రాం రఘు తనవంతుగా వారికి ఏదో ఒకటి చెయ్యాలని, వారి పరిస్థితిని గమనించి వారికి జరిగిన మొత్తం నష్టాన్ని తీర్చలేకపోయిన కూడా తన ఫాలోవర్ ఇరాక్ ఆర్మీ బేస్ లో వృత్తిరీత్యా ఉద్యోగ్యం చేసుకుంటున్న మను-నవీన దంపతుల పుత్రిక మహన్వి జన్మదిన శుభసందర్మంగా రఘు నీ చారావాణీ ద్వారా సంప్రదించి వారికి ఇప్పుడు అత్యవసరంగా ఏమికావాలో తెలుసుకొని పది కుటుంబాలకు ఒక్కొరకి చొప్పున వంట పాత్రలు మరియు ప్లేట్,గ్లాసులు,దుప్పట్లు పంపిణీ చెయ్యడం జరిగింది గ్రామ ప్రజలు రఘుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతమల్ల యాకన్న,గూడూరు సంతోష్,బండారి కార్తీక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### <u>వికలాంగుడికి అండగా గంగరబోయిన రఘు...</u>



కురవి మండలం కంచర్లగూడెం తండా కు చెందిన ధరావత్ వీరన్న పద్మ దంపతుల కుమారుడు సాగర్ కి పుట్టకతోనే కాళ్ళు పనిచేయకపోవడం తో పలు ప్రవైట్ హాస్పటల్లో చూపించిన ఫలితం లేకుండా పోయింది., తల్లితంద్రులకు అండగా ఉండాల్సిన కుమారుడు ఇలా అయ్యాడు అని వయస్సు పెరిగే కొద్ది ఇబ్బందిగా మారుతున్న తరుణంలో కురవి కి చెందిన యువకుడు ప్రజా సేవ చేస్తున్న సామాన్య వ్యక్తి రఘు వెంటనే స్పందించి ఖమ్మం కి చెందిన అతిక్ అహ్మద్ అనే దాత సహకారంతో గురువారం ఆ వికలాంగుడు అయినటువంటి బాలునికి వీల్ చైర్ ఇవ్వడం జరిగింది,బాలుని తల్లిదండ్రులు రఘు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు సంతోష్,కూనం మహేష్,బండారి కార్తీక్ మరియు తండావాసులు పాల్గొన్నారు.

## భాగ్యమ్మ చిత్రపటనికి నివాళులు అర్పించిన జర్నలిస్టు



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్ 19: మహబూబాబాద్ జిల్లా కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు,ఆవద్భాంధవుడు నారాయణ రాజేందర్ మాతృమూర్తి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్ బేతమల్ల సహాదేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్,ఉపాధ్యక్షులు గండమాల రోషయ్య, జర్నలిస్ట్ లు వెంకన్న,కమాటం నాగేశ్వరావు,ఖాజా,జర్నలిస్ట్ లు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## నర్సంపేట నియోజకవర్గం లో ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు




### - స్వాగతం పలికిన డి ఎం హెచ్ వో మరియు డాక్టర్లు, 108 సిబ్బంది

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 19(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గం లో ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదరా రాజానర్సింహా గారిని హెలిప్యాడ్ వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపి మెడికల్ కాలేజ్ వద్ద భారీ స్వాగతం పలికిన లి డి ఎం హెచ్ వో వెంకట రమణ మరియు డాక్టర్లు ప్రమోద్ కుమార్, అర్జున్ రెడ్డి,విజయ్ పాల్, రాజు 108 సిబ్బంది ఈ ఎం టి. అనిల్ పైలట్ రాజు.

## మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పట్టణ ఎస్సై విజయలక్ష్మి**
**- సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాగిన మహిళా సంఘం ర్యాలీ**






భద్రాచలం సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించగా ర్యాలీ అగ్రభాగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళతో పాటు జిల్లా ప్రధాన నాయకత్వం నిలిచిన ఈ ర్యాలీని ప్రారంభిస్తూ పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించటం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం నినదిస్తూ పట్టణంలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సభను నిర్వహించారు.

## గుక్కెడు నీళ్లు ఇవ్వండి సార్

**- ఈవో త్రాగునీటి సమస్యను తీర్చండి**



భద్రాచలం సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: బూర్గంపాడు మండలం, సారపాక ఐటిసి మెయిన్ రోడ్డు, ఈస్టిగేట్ ఆపోజిట్, పాత కన్నయ్య హెూటల్ నుండి మెయిన్ రోడ్డు దిగువున ఉన్న తమ కుటుంబాలకు తాగునీరు రాక అనేక అవస్థలు పడుతున్నారు, ఈ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండటం వాహనాలు ఎప్పటికప్పుడు నిలుపుదల చేయడం వల్ల గుంతలు ఏర్పడి పైప్ లైన్లు పగులుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.రోడ్డు తవ్వకాలు, సైడ్ డ్రైనేజీ తవ్వకాలు,నాలుగైదు మార్లు ఫుట్ పాత్ తవ్వకాలు,వాక్వే పేర్లతో విడతలు విడతలుగా తవ్వకాలు, అండర్ గ్రౌండ్ కేబుల్ ల పేరుతో తవ్వకాలు ఇలా తవ్వి తవ్వి తమకు మంచినీరు రాక ఎనిమిది సంవత్సరాలయిందని ఆ ప్రాంత నివాసులు వాపోతున్నారు.ప్రతిసారి మంచినీళ్ల పైపులు పగలటం వాటిపై పదుల సార్లు మీకు ఫిర్యాదులు చేస్తూ దరఖాస్తులు ఇవ్వటం జరిగిందని. మంచినీటి కోసం గాంధీనగర్ వద్ద ఉన్న వుడ్ యార్డ్ కి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుక్కెడు నీళు ఇవ్వండిసార్అంటూమొరపెట్టుకుంటూ ఉన్నారు.భద్రాచలం పక్కనే గోదావరి సమీపంలో ఉండి తాగునీరు కోసం ఇబ్బందులు పడవలసిన పరిస్థితి.ఏర్పడిందని,ఇకనైనా అధికారులు స్పందించి త్రాగునీరు, మంచినీరుకై శాశ్వత పరిష్కార మార్గం చూపు వలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పాఠశాలలకు చేరని భగీరథ నీరు



టేకులపల్లి సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్):సులనగర్ హై స్కూల్ పాఠశాలలో 250 మంది విద్యార్థులు చదువుతున్నారు. బడికి ఇప్పటి వరకు భగీరథ నీటిని అందించలేదు. శుద్ధనీరు లేక విద్యార్థులు ఇంటి నుంచి బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. బడిలోని బోరు నీళ్లు తాగడానికి అనుకూలంగా లేదని మొరపెట్టుకుంటున్నారు. పలు అవసరాల నిమిత్తం పక్కనే ఉన్న షాపుల్లో బాటిల్ కొని నీటిని వినియోగించుకుంటున్నారు. సులనగర్ హైస్కూల్ పాఠశాలలో నీటి ఇబ్బందులు ఉన్నాయి. పాఠశాలకు శుద్ధ నీరు సరఫరా లేకపోవడంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి నీళ్ల బాటిళ్లను తెచ్చుకుంటున్నారు. మిషన్ భగీరథ సిబ్బంది పాఠశాలలో నీటి ట్యాంక్ ని నిర్మించింది. కుళాయి కనెక్షన్ ఇవ్వడం మర్చిపోయారు. ఇప్పటికైనా కుళాయి కనెక్షన్ ఇచ్చి తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

## పి ఆర్ టి యు మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



టేకులపల్లి సెప్టెంబర్ 19(నిజం చెబుతాం న్యూస్): టేకులపల్లి మండల పి ఆర్ టి యు ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన మండల నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల అధ్యక్షులుగా జి మోతిలాల్, ప్రధాన కార్యదర్శిగా బి.రమేష్ బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా బి. సైదులు, ఉపాధ్యక్షులుగా బాబా సఫియు ద్దీన్, ఎం. రమణ , అసోసియేట్ అధ్యక్షులుగా బి. బాలు , మహిళా అధ్యక్షురాలిగా బి. హరిప్రియ , మహిళా కార్యదర్శిగా జే. పద్మ , కార్యవర్గ సభ్యులుగా బి.లోక్య ,టి. బాలాజీ ,బి.మంగు లాల్ , పి. రామకళ , జి. రాందాస్, సిహెచ్, మురళీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నికలు చేసినట్లు తెలిపారు.

## గ్రేస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల లో పుస్తకాల పంపిణీ



బోనకల్, సెప్టెంబర్ 19. నిజం చెపుతాం: మండల పరిధిలో తూటికుంట్ల గ్రామంలో గ్రేస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, గ్రేస్ సంస్థ నిర్వాహకులు ఎర్నెస్ట్ పాల్. నేతృత్వంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న, పేద విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం, క్రితంలో కూడా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ నుంచి ఎర్నెస్ట్ పాల్ తుటికుంట్ల గ్రామానికి త్రాగునీటి కొరకు బోర్లు వేయించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ప్రజలు వారిని ఆకాంక్షించినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల వెంకట్ నర్సమ్మ, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, యువజన నాయకులు కర్నేటి సురేష్, మాజీ ఎంపీపీ సౌభాగ్యం. సిపిఎం నాయకులు నోముల పుల్లయ్య, ప్రజానాట్యమండలి నాయకులు కంకణాల గోపాలరావు,స్కూల్ హెచ్ యమ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, రామారావు ఉప,పంచాయితీ సెక్రెటరీ సురేష్ ,గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది

## వినాయక మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



భద్రాచలం సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ముదిరాజ్ బజార్ నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మహెూత్సవం సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.అనంతరం ఫ్రెండ్స్ యూత్ కమిటీ వారు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్,రత్నం రజనీకాంత్,ఎం.డి నవాబ్, అరికెల తిరుపతిరావు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, లకావత్ వెంకటేశ్వర్లు, నాగేంద్ర యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, అవులురి దుర్గ ప్రసాద్, కల్లురి భాను మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## "జమిలి" కాదు మోదీ మహిళా కోట లెక్క తేల్చు...

**- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి**
**- మోదీ విధానాలతోనే మహిళలపై పెరుగుతున్న ఆగత్యాలు.**
**- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ**
**- అట్టహాసంగా ప్రారంభమైన ఐద్వా జిల్లా మూడవ మహాసభలు**

భద్రాచలం సెప్టెంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిమిలి ఎన్నికల పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపిన మోదీ ముందు చట్టసభలలో మహిళల 33 రిజర్వేషన్ కోట లెక్క తేల్చాలి అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో ప్రారంభమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లు లక్ష్మి మాట్లాడుతూ.మోదీ మూడోసారి అధికారం చేపట్టాక భారత రాజ్యాంగం అత్యంత ప్రమాదంలో పడిందని ఆరోపించారు.ఆకాశానికి అంటుతున్న నిత్యవసర ధరల ప్రభావంతో మహిళలకు శిశువులకు పోషక ఆహారం అందకుండా పోతుందని ఆ ప్రభావం గడిచిన పదేళ్లలో ఎంతోమంది మహిళలు శిశువులు పౌష్టికాహార లోపంతోనే మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఉన్న మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టలేని చేతకాని మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధని ఆపుతానని ప్రకంబలాలు పలకటం హాస్య స్పందనని ఆమె అన్నారు. ఉద్యమాల గడ్డయిన భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా మూడో మహాసభలో భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించుకొని రానున్న రోజులలో మహిళలు స్వేచ్ఛగా చైతన్యవంతంగా నిలిచేందుకు కావలసిన పోరాటాలను రూపొందించుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా విద్య ఉపాధి అవకాశాలతో పాటు సమాన పనికి సమాన వేతనం కోసం పలు తీర్మానాలను ఈ

మహాసభలోచెర్చ చెయ్యనున్నదని ఈ మహాసభ భవిష్యత్తు మహిళ ఉద్యమానికి దిక్సూచిని చూపిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.మోదీ విధానాలతోనే మహిళలపై దాడులురాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ. సనాతన ధర్మం పేరుతో బిజెపి దాని అనుబంధ సంస్థలు మహిళా స్వేచ్ఛను హరించే కుట్రలు చేస్తున్నారని మోదీ నియంతృత విధానంతోనే దేశవ్యాప్తంగా రోజురోజుకీ మహిళలపై యువతులపై దాడులు వివక్షత పెరిగిపోతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ ఆరోపించారు. ఒక మహిళ ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష హెూదాలో బిజెపి ఉన్న పశ్చిమబెంగాల్లో వైద్య విద్యార్థినిపై అత్యంత పాశ్వీకంగా హత్యాచారం హత్య జరిగిన మోదీ నోరు విప్పలేదని మరోపక్క మణిపూర్ లో మహిళలను వివస్త్రులను చేసి హింసిచ్చిన కనీసం మోదీ ఆ ప్రాంతాన్ని కూడా సందర్శించలేదని మహిళలపై మోదీకి ఉన్న గౌరవం ఇదేనా అని బుగ్గ వీటి సరళ ప్రశ్నించారు. మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని మతం ముసుగులో మహిళలపై అనేక రకాల దాడులకు కాషాయం మూకలు తెగిస్తున్నాయని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం వారి రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన రాజీలేని పోరాటాలు నిర్వహించేది కేవలం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఒకటైనని అటువంటి మహిళా సంఘం మహాసభలు ఎంతో మంది అమరవీరులు తమ ప్రాణాలను బలిదానం చేసిన భద్రాచలంగడ్డపైనిర్వహించుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు.మహిళా హక్కులను కాలరాస్తున్న మోదీని గద్దె దించేందుకు మహిళలందరూ ఐక్యమై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఒకవైపు నిరుద్యోగం మరోవైపు నిత్యవసర ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఆ ప్రభావం మహిళలపైనే ప్రధానంగా పడుతుందని దీనిని గుర్తించి భవిష్యత్తులో జరిగే పోరాటాలకు మహిళలే ముందుండి నాయకత్వం వహించాలని ఆమె కోరారు. వట్టికొండ విజయలక్ష్మి నగర్ పాయం కృష్ణకుమారి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ మహాసభకు డి సీతాలక్ష్మి ఎస్ లక్ష్మి పి అమల అధ్యక్ష వర్గం వహించగా సంగం జెండాను రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు విచ్చేసిన ప్రతినిధుల బృందం అమరవీరులచిత్రపటాలకు పూలమాలలు వేసి





నివాళులు అర్పించగా మహాసభ ప్రారంభంలో గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన అమరవీరులకు పాల్వంచ మండల కార్యదర్శి వాణి సంతాపాన్ని ప్రవేశపెట్టగా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి నాదెండ్ల లీలావతి జై బునిషా కుమారి కృష్ణకుమారి సున్నం గంగ వస్తేల జ్యోతి మచ్చ రమాదేవి ఏజే గౌతమి వై పూర్ణిమ బెల్లంకొండ కుసుమ ఎం సుబ్బలక్ష్మి జీవనజ్యోతి సిఐటియు శ్రామిక మహిళ నాయకులు జిలకర పద్మ పాల్గొని సహెూద సందేశాన్ని అందించారు.

## లబ్ధిదారుల నుంచి బియ్యం కొంటున్న రేషన్ డీలర్లు

టేకులపల్లి సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్): టేకులపల్లి మండలంలో రేషన్ బియ్యం కొత్తగూడెం, పాల్వంచకు తరలిపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టపగలే రేషన్ బియ్యాన్ని డీలర్లు లబ్దిదారుల నుండి బియ్యాన్ని కొంటున్నా రు. సాయంత్రం వేళల్లో ఆ బియ్యాన్ని కొంతమంది వ్యాపారస్థులకు డీలర్లు విక్రయిస్తున్నారు. ఒక్కో డీలర్ లబ్దిదారుల నుండి వారికి డబ్బులు ఇచ్చి బియ్యాన్ని కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ బియ్యాన్ని లబ్దిదారులకే విక్రయించాల్సి ఉన్నప్పటికి లబ్దిదారులే డీలర్లకుబియ్యం అమ్ముతున్నారు. సంబంధిత అధికారులు రేషన్ దుకాణాలపై తనిఖీ చేయకపోవడంతో వారు ఇష్టానుసారంగా బియ్యాన్ని పట్టపగలేవ క్రయిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో పట్టపగలే రేషన్ బియ్యాన్ని దుకాణాల్లో కొంటున్నారు. అయినప్పటికి సంబంధిత అధికారులు రేషన్ దుకాణాలను తనిఖీచేసిన దాఖలాలులేవు. ప్రాంతంలో కొంతమంది వ్యాపారస్థులు లబ్దిదారుల నుండి వారి దుకాణాల్లో పట్టపగలే బియ్యాన్ని కొంటున్నారు. ఆబియ్యాన్ని పట్నానికి తరలిస్తున్నారు. పట్నం సరిహద్దులో ఉండటంతో రాత్రి వేళ లో దొంగచాటుగా రేషన్ బియ్యం తరలిపోతుంది. అధికారులు నామమాత్రంగా తనిఖీ చేయడం అక్రమ రేషన్ బియ్యం ఆగడం లేదు. ఒక్కొక్కలబ్దిదారుల నుండి ఒక్కో కిలోకు 15 నుంచి 18 రూపాయలకు లబ్దిదారుల నుండి డీలర్లు కొంటున్నారు. మళ్లీసాయంత్రం బియ్యం వ్యాపారస్థులకు విక్రయిస్తున్నారు. అన్ని షాపుల్లో పట్టపగలే రేషన్ బియ్యంలబ్దిదారుల నుండి బియ్యాన్ని కొంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం ఉండటంతో అడ్డు అదుపు లేకుండా బియ్యం పట్నానికి తరలిపోతుంది. ఒక బడా వ్యాపారి పట్టపగలే రేషన్ బియ్యాన్న కొంటున్నాడు. ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ షాపులో పట్టపగలే రేషన్ బియ్యం కొంటున్నారు. మండల కేంద్రంలో రేషన్ బియ్యాన్ని పట్టపగలే కొంటున్నారు. ఇప్పటికైన జిల్లాకలెక్టర్, జిల్లాసివిల్ సప్లయ్ అధికారులు చొరవ తీసుకుని అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని అదుపు చేయాలని బియ్యంషాపు డీలర్లను తనిఖీచేయాలని, వారిస్టాక్ వివరాలను తనిఖీ చేస్తే ఏమేరకు అక్రమంగా విక్రయిస్తున్నా తేలుతుందని పలువురు కోరుతున్నారు.






## యుద్ధప్రాతిపదికన పాలేరు కాలువ గండి పూడ్చివేత





**- మంత్రి పొంగులేటి చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి**
**- 2.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు**
**- పాలేరు నియోజకవర్గం లో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

నిజం చెబుతాం న్యూస్ సెప్టెంబర్ 19 పాలేరు,,పాలేరు ఎడమ కాలువ మరమ్మత్తులను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ నెల 1వ తేదీన కురిసిన భారీ వర్షాలకు పాలేరు ఎడమ కాలువ గండి పడింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి వెంటనే ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేసి తాత్కాలిక మరమ్మత్తులకు ఆదేశించటమే కాకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించి నాగార్జున ప్రాజెక్టు పరిధిలోని 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలకు నీరు అందేలా మంత్రి చర్యలు చేపట్టారు.రెండు వారాల్లోపే గండి పూడ్చివేసి పంటలకు సాగునీటిని విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



టేకులపల్లి సెప్టెంబర్ 19(నిజం చెబుతాం న్యూస్):జిల్లాలో ని ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం పి ఆర్ టి యు టేకులపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశ%శీ%లో ఆయన మాట్లాడారు. కేవలం నెల జీతాలపై ఆధారపడి జీవిస్తున్న ఉపాధ్యాయులకు ప్రస్తుత పరిస్థితుల్లో సొంతింటి కల నెరవేరడం చాలా కష్టంగా మారిందనీ, ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, దసరా కానుకగా కనీసం 3 డి ఏలతో పాటు 40% ఫిట్మెంట్తో కూడిన పి ఆర్ సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి, రాష్ట్ర మహిళా కార్యదర్శి బి ఎం విజయనిర్మల, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి రవీందర్, జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, బి. హీరాలాల్ , పీ జి హెచ్ఎంలు ఏ. జగన్ , డి.రామ చందర్ సింగ్, మండల అధ్యక్షులు జి. మోతిలాల్, ప్రధాన కార్యదర్శి బి రమేష్ బాబు , బి.సైదులు, బి.బాలు , ఎం.రమణ, బి.సైదులు , బి లోక్య, టి.బాలాజీ , సిహెచ్.మురళీధర్ రావు, జి.రాందాస్, ఎస్. దశ్రు, బి. శంకర్, రమేష్ , డి పన్నా లాల్, పద్మ , సమ్మయ్య, సీతా రామయ్య, డి. జైల్ సింగ్ , సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోరాడితే కటకటాలకు తప్పదు




శేరిలింగంపల్లి, 19 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) : - నేడు రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా చలో ప్రజా భవన్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాని ముందస్తు చర్య గా నేడు 19/09/2024 ఉదయం 05.00గంటలకు ఖాజాగూడ లోని ఆయన నివాసం లో అరెస్టు చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీస్ డిపార్ట్మెంట్. ఇదే నా ప్రజా పాలన?? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి:సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం రావిరాల గ్రామానికి చెందిన గాజుల గణేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి 60 వేల రూపాయలు మంజూరు కాగా అట్టి చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతగానో దోహదపడతాయని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, కౌన్సిలర్ రెడ్డి గల్ల సుమన్, బీసీ సెల్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు బంటు రమేష్ ముదిరాజ్ నాయకులు బుచ్చిరెడ్డి, వెంకటరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూర్ లో కంపు కంపు..

## - కోరలు చాచిన కాలుష్యం..
## - కాలుష్య కుంపటిగా డంప్ యార్డు..
## - కరువైన నియంత్రణ
## - తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు..




( నిజం న్యూస్ ) షాద్ నగర్ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పురపాలక సంఘం పరిధిలో ఐదవ వార్డ్ సోలిపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ కాలుష్య కుంపటిగా తయారైంది రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులు వెదజల్లుతుంది.ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా మారిన వాయు కాలుష్యంపై స్థానికులు రైతులు చేసిన ఫిర్యాదులపై నియంత్రణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో కంపు కొట్టకుండా చేస్తున్నారే తప్ప డంపింగ్ యార్డ్ దగ్గర లో ఉన్న మా పరిస్థితి ఏంటని స్థానిక పురపాలక సంఘం పరిధిలో డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్న ఈ దీంతో కొంతకాలంగా కాలుతున్న ఈ వ్యర్థాలనుండి దట్టమైన పొగలు వెలువడుతున్నాయి.. ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రయాణికులు మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటలను అదుపులోకి తీసుకొని వాయు కాలుష్యం లేకుండా చూడాల్సిన అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని చేతులు దులిపేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.దీంతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల గల తండా యార్డు పక్కనుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు వెలువడుతున్న దుర్వాసన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు.ఈ కాలుష్యం వల్ల పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదురై ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాద్యులని ఓ వైపు వర్షా కాలం సీజనలు వ్యాధులు ప్రభలుతుంటే మరోవైపు యార్డ్ ముప్పు త్రివ రూపం దాల్చింది.. సంబంధిత అధికారులు పరిస్థితి అధ్యయనం చేసి పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు తొలగించాలని స్థానికులు పరిసర గ్రామ ప్రజలు పడుతున్న అవస్తలు గమనించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు..

# కల్వకుర్తి డి 82 పనులను సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలి

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మాడ్గుల సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టు అయిన నాగిళ్ల వరకు డి 82 కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తే ఈ సీజన్ లోనే సాగునీరు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు కాంట్రాక్టర్ తో సత్వరమే పనులు పూర్తి చే ం ు ు ం చే ం ద ు క ు కృషిచేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.గురువారం ఆయన మాడ్గుల మండలంలోని కాలువ %ణ%82 నాగిళ్ళ, దొడ్లపహాడ్ శివారులో 59 కిలోమీటర్ల వద్ద ఆక్విడక్ట్ పనులను ఆయన పరిశీలించారు.కల్వకుర్తి ఇరిగేషన్ ఎస్ సి రెడ్డి,, ఈ ఈ శ్రీకాంత్, డి ఈ దేవానంద్, పీఎం వెంకట రావు ఏ ఈ రాఘవేంద్ర రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. తదుపరి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బొజ్జ జగ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉడతల యాదయ్య గౌడ్, బాలరాజు గౌడ్,నిరంజన్ గౌడ్,హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అంబేద్కర్ సంఘాల నిర్మాణం...

## - దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి.
## - జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్,
## - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్.
## - గద్దర్ కు అంబేద్కర్ సంఘంతో అవినాభావ సంబంధం.
## - గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవీ. సూర్య కిరణ్.






మహేశ్వరం, సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి:అంకితభావంతో పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జివి. సూర్య కిరణ్ అభినందించారు. అంబేద్కర్ యువజన సంఘానికి ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు ఎంతో అనుబంధం ఉండేదని ఆయన అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా క్రమశిక్షణ కలిగిన నాయకులను, కార్యకర్తలను తయారు చేసే సదుద్దేశంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాన్ని గ్రామ గ్రామాన నిర్మాణం చేయనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్, ఎస్ వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కాడారం వినయ్ కుమార్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదు లకిడికపూల్ లోని సంఘం కేంద్ర కార్యాలయంలో, జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా రాజకీయంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంకితభావంతో పనిచేస్తుందని వారు తెలిపారు. అంకితభావం కలిగిన నాయకులను కార్యకర్తలను తయారు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అనేక క్రియాశీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వారు వివరించారు. గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాల నిర్మాణం, దళిత బహుజన, అణగారిన వర్గాలకు అండగా ఉండేందుకు, సంఘం నాయకులను క్రమశిక్షణ కలిగిన నాయకులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో సంఘం నిర్మాణం తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల్లో కూడా క్రియాశీలకంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, దళిత అనగారిన బహుజన వర్గాలకు అండగా ఉండేందుకు క్రియాశీలక పాత్రను పోషిస్తుందన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, జాతీయ ఉపాధ్యక్షులు ఏవి రాజు, జాతీయ కార్యదర్శులు స్వర్ణ జాకబ్, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్ కలవల రామచందర్, రాష్ట్ర కార్యదర్శులు అప్పల రాజు, దాసరి ప్రభు,పాల,రాజేశం సాంబారి కొమురయ్య, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు సాతరి వినయ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పంబాల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏ ప్రసాద్,రాష్ట్ర ఆర్గనైజింగ్, కార్యదర్శి నర్సింలు కరీంనగర్ జిల్లా ఇన్చార్జి వంతడుపుల సంపత్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు శంకర్, లింగాల రామయ్య, ఇరుగురాల కిష్టయ్య, యాదగిరి, హైదరాబాద్ కార్యదర్శి ప్రీతం ,శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి, మహేష్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్ ,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలపతి, మంచిర్యాల జిల్లా రవికుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, మహాదేవపూర్ మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను చేపట్టాలి

## - బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత.



మహేశ్వరం, సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి:జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత అన్నారు. గురువారం ఎంపీడీవో శైలజా రెడ్డికి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరణించిన వారి పేర్లను వెంటనే ఓటర్ జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఏ వార్డులో అయితే ఏ సామాజిక వర్గం ఎక్కువగా ఉంటుందో ఆ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు వర్తించేలా చూడాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని వార్డులలో ఒక నిర్దిష్ట సరిహద్దులను కేటాయించాలని అన్నారు. వార్డులలో సరిహద్దులు లేకపోవడంతో ఏ వార్డు ఎక్కడుందో ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఏయే వార్డు ఎక్కడ వరకు పరిమితము అనేది అధికారులు నిర్ణయించాలని ఆయన తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్‌గా అంతటి రజిత





## - ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు
## - నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి
## - నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట సెప్టెంబర్ 19 ( నిజం చెబుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అచ్చంపేటలో గురువారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి తోపాటు నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా మార్కెట్ చైర్మన్ గా అంతటి రజిత, వైస్ చైర్మన్ గా డాక్టర్ వెంకటయ్య తోపాటు 16 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అంటూ అచ్చంపేటలో పార్టీ కోసం పనిచేసిన నాయకులను మా ప్రభుత్వం ఎప్పుడు మోసం చేయదు అంటూ దళిత మహిళ అయిన అంతటి రజితకు చైర్మన్ గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రమంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, మల్లు రవి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి చాలా విలువ విలువైనదని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మీదేనని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు ,జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులందరికీ మిలాద్-ఉన్- నబీ శుభాకాంక్షలు తెలియచేసిన రహమత్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలద్ ఉన్ నబీ లో భాగంగా ప్రజలకు శాంతి కలగాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా రహమత్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులు తో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజలందరికీ మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవాళికి గొప్ప సందేశం ఇచ్చారన్నారు భారత్ దేశంలో కులమత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉంటారన్నారు సమాజంలో పరమత సహనం ఉండాలి పదిమంది కోసం బతకాలి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు మహమ్మద్ ప్రవక్త సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

# పారదర్శకంగా రేషన్ కార్డులను అందజేస్తాం...

## - వచ్చే నెలలో రేషన్ కార్డులు.
## - నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి:వచ్చే నెలలో పారదర్శకంగా రేషన్ కార్డుల ప్రక్రియను చేపడతామని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులైన 15 లక్షల మందికి కొత్త ఆహార భద్రత కార్డులను అందజేస్తామని ఆయన తెలిపారు. కార్డుల ఎంపిక ప్రక్రియలో బ్రోకర్లను నమ్మవద్దని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు.పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఆహార భద్రత కార్డుల జారీపై విధివిధానాలు ప్రభుత్వానికి అందించగానే వచ్చే అక్టోబర్ నెలలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన చెప్పారు.ఆన్ లైన్, అఫ్ లైన్ దరఖాస్తులు మా తుక్కుగూడ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంచుతామని కేఎల్ఆర్ తెలిపారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తుందని ఆయన వెల్లడించారు.రేషన్ సరుకులపై ఎంత భారమైనా పేదోడికి అండగా ఉండేందుకు ప్రజాపాలన కొనసాగుతోందని ఆయన అన్నారు. లబ్ధిదారులు బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి మోస పోవద్దని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన పేదలందరికీ కార్డులు జారీ చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



## - ఎంపీడీవో శైలజా రెడ్డి.

మహేశ్వరం,సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులు దరిచేరకుండా చూసుకోవాలని ఎంపీడి వో శైలజ రెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం గ్రామ పంచాయతీలో తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త వారికి అందజేయాలని ఆమె అన్నారు. మనం ఉండే నివాసాల చుట్టు పరిశుభ్రంగా ఉంటే అంటు రోగాలు దరిచేరవని ఆమె సూచించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ పై ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులను వేగం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పరిమళ, పంచాయతీ సెక్రెటరీ సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# బస్సుల కోసం విద్యార్థుల ధర్నా..

**- సమయానికి రాని బస్సులు రోడెక్కిన విద్యార్థులు..**
**- పాసులున్న ఆటో ఎక్కాల్సిన వస్తుందన్న విద్యార్థులు..**
**- ఫ్రీ బస్సుల ప్రభావం గంటల కొద్దీ నిల్చుంటున్న వైనం..**
**- ఫ్రీ బస్సుల దర్శనం విద్యకు దూరం చేస్తున్న మోక్షం..**
**- ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో భారీ ధర్నా..**
**- రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్..**



( నిజం న్యూస్ ) షాద్ నగర్ : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ కళాశాలల సుమారు వెయ్యి మంది విద్యార్థులతో భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. సకాలంలో బస్సు సర్వీసులను నడపాలని ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజల్లోకి చైతన్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఫ్రీ బస్ పథకం కూడా 6 గ్యారంటీలో భాగమే. అందువలన ఫ్రీ బస్సు ప్రభావం పేద విద్యార్థులపై భారం చూపుతుందని పిల్లలే కాదు వివిధ గ్రామాల నుంచి వస్తున్న గ్రామ ప్రజలు కావచ్చు ఉద్యోగులు కావచ్చు ఇలా ఎందరో ప్రజలు బస్సులు సరైన సమయానికి రాక తమ ఊర్లోనే గంటల కొద్ది కాలయాపన చేయడం జరుగుతుందని సమయపాలన లేకుండా తిరుగుతున్న బస్సుల వల్ల ప్రజలు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.షాద్ నగర్ డిపో మేనేజర్ కి కూడా గతంలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.కానీ ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.అధికారులు పట్టించుకోకపోవడంతో ఈరోజు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగింది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత అధికారులకు ఆదేశాలు పంపి అధిక బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ ఐ భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శివ పట్టణ అధ్యక్షులు విజయ్ చారి ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు సుమాయిర్ టౌన్ సెక్రటరీ శివ శంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్మారెడ్డి అమీర్ సిద్దు శ్రావణి అఖిల స్వాతి ఎస్ఎఫ్ఐ మానస లారీ సాత్విక శాలిని తదితరులు పాల్గొన్నారు..

## క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను ఆహ్వానించిన గ్రేస్ సంస్థ సభ్యులు




శేరిలింగంపల్లి, 19 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- ప్రజలలో క్యాన్సర్ పై అవగాహన కలిపించడంలో భాగంగ గత దశాబ్ద కాలంగా రన్ ఫార్ గ్రేస్ కార్యక్రమాన్ని గ్రేస్ సంస్థ నిర్వహిస్తుంది. ఈ ఏడాది శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోచిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సామజిక, రాజకీయ, సిని ప్రముఖులు హాజరు అయితున్న నేపద్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ టీపీసీసీ కార్యదర్శి సామ్యుల్ కార్తీక్ మరియు సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలపండి...



**- ఎంపీడీవో శైలజా రెడ్డి.**

మహేశ్వరం, సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి: ఓటర్ల జాబితా పై ఏమైనా సందేహాలు, సలహాలు ఉంటే అభిప్రాయాలు తెలిపాలని ఎంపీడీవో శైలజా రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరంలో ముసాయిదా ఓటర్ల జాబితా పై వివిధ రాజకీయ నాయకులతో సమావేశాన్ని తాసిల్దార్ సైదులు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో ఓటర్ల ముసాయిదాలో ఏవైనా తప్పులు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే సవరించేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. గ్రామాలలో పొందుపరిచిన ఓటరు జాబితాలో ఎలాంటి సందేహాలు ఉన్న ఈనెల 21 వరకు సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాధవాచారి, ఏ కుల రాములు, బంగారు గల్ల లాజర్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఓం.. భీం.. బుష్.. పొలంలో క్షుద్రపూజల కలకలం

**- భయాందోళన చెందుతున్న పొలం దారులు**
**- పంట మొక్కలను పికేసిన వైనం**





చేవెళ్ల, సెప్టెంబర్ 19 (నిజం న్యూస్) : టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రపంచం ముందుకు సాగుతున్నా కొంత మంది క్షుద్రపూజలు చేయడం కలకలం రేపుతుంది. సైన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతూ అంతరిక్షంలో దూసుకుపోతున్నా, కొన్ని మూఢనమ్మకాలు మాత్రం ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. క్షుద్ర పూజల పేరుతో ప్రజలను, పగవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఘటనే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో గురువారం క్షుద్ర పూజ కలకలం సృష్టించింది. ఆ గ్రామానికి చెందిన ఆవుల అనంతయ్య అంతారం రెవెన్యూ సర్వే నంబర్ 15 లోని పంట పొలంలో చామంతి పంట వేశాడు. బుధవారం పున్నమి కావడం వలన ఆ పంట పొలంలో పసుపు, కుంకుమ కలిపిన అన్నం, పిండితో తయారు చేసిన ఓ బొమ్మ, దానికి రెండు చిన్న కట్టెపుల్లలు కుచ్చి ఓ ప్లాస్టిక్ ప్లేట్ లో ఉంచిన క్షుద్రపూజల ఆనవాళ్లు ఉండడం, పంట పొలంలోని పంట మొక్కలను పికేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గురువారం రోజు అది గమనించిన ఆ పొలం దారులు భయాందోళనకు గురై 100 కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్షుద్ర పూజలకు సంబంధించిన ఆ వస్తువులను అక్కడి నుంచి పోలీసులు తీసి పారవేశారు. ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని పొలందారులకు, గ్రామస్తులకు సూచించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పొలందారులు కోరుతున్నారు.

### భయందోళనకు గురవుతున్నాం



ఆవుల నారాయణ కూతుర్లు అరుణ, కరుణ, కళావతి కొడుకు లకు మాకు భూ వివాదం ఉండటంతో వారే మా మీద కక్ష సాధింపు కొరకు మమ్మల్ని భయంధోళనకు గురిచేయడానికే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారు. గతంలో ఇలాంటివి చాలా సార్లు చేశారు. మళ్లీ ఇలాంటివి చేయడమే కాకుండా, మా పంట పొలంలోని చామంతి మొక్కలను పికేశారు. తమ కుటుంబానికి హాని తలపెట్టడానికే వారే ఈ కుట్ర చేశారు. ఇది చేస్తుండగా మా పక్క పొలందారైన ఆవుల రాంచంద్రయ్య గమనించాడు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి పరిశీలించి నిర్ధారించుకున్నారు. ఇలాంటి వారి కఠిన చర్యలు తీసుకోవాలి.

**- ఆవుల అనంతయ్య, అంతారం గ్రామం**

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన మరబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, 19 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- ఈరోజు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నని శేరిలింగంపల్లి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మారబోయిన రవి యాదవ్ కొండాపూర్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, సాయి ముదిరాజ్ , నరసింహారెడ్డి , ఆర్ జమ్మయ్య పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన పుల్లూరు చంద్రయ్య మృతదేహానికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకుడు

**- మృతుడు కుటుంబానికి అండగా కందాళ అభిమాని బానోత్ ఆర్మీ రవి**
**- కుటుంబాన్ని ఆదుకున్న పుల్లూరి వారు**




నిజం చెబుతాం న్యూస్ సెప్టెంబర్ 19 ( తిరుమలాయపాలెం ),,తిరుమలాయపాలెం మండలం సుద్ధవాగు తండా గ్రామపంచాయతీ పరిధిలో ముజాహిద్ పురం గ్రామానికి చెందిన పుల్లూరు చంద్రయ్య అనారోగ్య కారణంగా మృతి చెందినారు విషయం తెలుసుకొని కందాళ ఉపేందర్ రెడ్డి అభిమాని ఆర్మీ రవివారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి పుల్లూరి చంద్రయ్యకుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి బిఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటదని. ఓదార్చిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బానోతు మోహన్గ్రామ శాఖ అధ్యక్షుడుబానోతు పాచ్య నాయక్ పుల్లూరి ప్రభాకర్, పుల్లూరి వీరయ్య, పుల్లూరి శ్రీనివాస్, పుల్లూరి లక్ష్మణ్ , పుల్లూరి నరేష్, పుల్లూరి మహేష్, పుల్లూరు నాగరాజు,పుల్లూరు ప్రశాంత్, పుల్లూరు మధు, పుల్లురి. సుధాకర్, పుల్లూరి మహేందర్ పుల్లూరు శ్రీను వంశీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని బొరబండ లో శాంతియూత ర్యాలీ





**- నిర్వయించిన ముస్లిం సోదరులు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ సెప్టెంబర్ 19 నిజం, న్యూస్ ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బోరబండ డివిజన్ లో మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని బొరబండ లో శాంతియూత ర్యాలీ నిర్వయించిన ముస్లిం సహోదరులకు బొరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దిన్ మొహమ్మద్ ఆద్వర్యంలో బోరబండ ఎన్అర్అర్ పురం సైట్-1 వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదిక మరియు అందరికీ మంచినీరు మరియు షర్బత్ పంపిణి చెయ్యడం జరిగింది ముస్లిం సోదర సోదరీమణులందరికీ మిలాద్-ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బొరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దిన్ మొహమ్మద్ మాట్లాడుతూ ప్రేమ సోదరభావం ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు ఈ కార్యక్రమంలో బొరబండలోని పలు మస్జిదు కమిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక హిందూవులు పెద్దఎత్తున పాల్గోన్నారు


## కోడలిపై కన్నేసిన భద్రాచలం ఆలయ ప్రధాన అర్చకుడు

**- ఇద్దరు ఆలయ అర్చకులపై లైంగిక వేధింపుల కేసు**
**- ఇద్దరిని సస్పెండ్ చేసిన దేవాదాయ శాఖ**



భద్రాచలం సెప్టెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంఆలయప్రధానార్చకుడుపొడిచేటిసీతారామాన ుజాచార్యులుకు కుమార్తెలు ఉండడంతో.వెంకట సీతారాంను కొన్నేళ్ల కిందట దత్తత తీసుకొని భద్రాచలం ఆలయ అర్చకుడిగా ఉద్యోగం ఇప్పించాడు.వెంకట సీతారాంకు తాడేపల్లిగూడెంకు చెందిన యువతితో 2019లో పెళ్లి జరిగింది.పెళ్లి జరిగిన కొన్ని నెలలకే సీతారాం భార్యకు వరకట్నం తేవాలనివేధింపులుమొదలయ్యాయిఅలాగే ఆమె పై మామ సీతారామానుజాచార్యులు కన్నేశాడు తనకు కుమారులు లేరని,తన పోలికలతో ఒక బాబు కావాలనికోడలిపై,సీతారామానుజాచార్యులు లైంగిక దాడి చేశాడు.ఈ విషయం ఆమె తన భర్తకు చెప్పగా,అతను తిట్టి సీతారామానుజాచార్యులు అలాంటి వాడు కాదని, భార్యతోనే తండ్రికి క్షమాపణ చెప్పించాడు.దీంతో బాధితురాలు ఆగస్టులో తాడేపల్లిగూడెం పోలీసులను ఆశ్రయించి కేసు పెట్టగా.తండ్రీకొడుకులను దేవాదాయశాఖ అధికారులు సస్పెండ్ చేశారు.

## సుబాష్ చంద్ర బోస్ నగర్ లోని శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వినాయక లడ్డు 71000 వేలకు ధకించుకున్న మాలపులి జగన్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ సుబాష్ చంద్ర బోస్ నగర్ లోని శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలం పాట లో మాలపులి జగన్ గణేష్ లడ్డును ధకించుకున్నారు శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అద్వర్యా%శీ%లో ఈ సంవత్సరం గణేష్ లడ్డు వేలం పాట లో భాగంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు మాలపులి జగన్ 71 వేల కు లడ్డును కైవసం చేసుకున్నారు లడ్డు ప్రసాదంతో వినాయకుడి మండపం నుండి వారి గృహానికి దప్పు వాయుద్యాలు నడుమ ఊరేగింపు చేసారు ఈ సందర్బంగా జగన్ మాట్లాడుతూ ఆ దేవదేవుడు గణనాధుని లడ్డు ప్రసాదం దక్కిన్చుకోవడం చాల సంతోషకరంగా ఉందని అన్నారు అలాగే ఆ గణనాధుని ధీవనాలు ప్రజల పై ఎల్లపుడూ ఉండాలిఅని అందరూ సుఖసంతోషాలతో ఆయురార్యోగలోతొ ఉండేలా దీవించామని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గ్యారా నాగరాజు మరియు కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు ఆర్.శ్రీహరి బి శ్రీనివాస్ గ్యార పరశురాం పాండు బి శ్రీశైలం ఎం దిలీప్ ఎం సాయిబాబా గ్యార నరేశ్ బి శ్రీనివాస్, వై కిరణ్ ఆర్ శ్రీహరి కే రాజేష్ కే నవీన్ ఎన్ మనోహర్ చింటూ అవినాష్ దుర్గాప్రసాద్ ఉదయ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు